


# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | మంగళవారం 10 ఆగస్టు 2021 | సంపుటి : 03 | సంచిక :07 | పేజీలు : 4 | వెల : రూ 3-00


## అన్నీ..తానై సజ్జల....

విజయవాడ, ఆగస్టు 9, (న్యూస్ పల్స్) ప్రాంతీయ పార్టీలో సహజంగా అధినేత మోనార్క్. ఆయన చెప్పినట్లే నడుచుకోవాలి. నిర్ణయాలన్నీ ఏకపక్షంగానే కొనసాగుతాయి. ప్రజాస్వామ్య పద్ధతుల్లో, అందరి ఆమోదయోగ్యంతో నిర్ణయం తీసుకున్నామని ఎవరు చెప్పినా అది బుల్ షిట్. దానిని నమ్మే ఛాన్సే లేదు. చంద్రబాబు కూడా ఏ నిర్ణయం తీసుకున్నా ముందే డిసైడ్ అయి దానిని పొలిట్ బ్యూరోలో పెట్టి చర్చించామని చెప్పి మమ అనిపిస్తారు. బయటకు తాము అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే నిర్ణయించామన్న



బిల్డప్ కోసం. కానీ జగన్ ఆ బిల్డప్ ల కోసం కూడా పాకులాడటం లేదు.ఏ నిర్ణయమైనా తనదేనని జగన్ అందరికీ చెబుతున్నారు. ఒక జిల్లాలో నేతకు లేదా నియోజకవర్గంలో నేతకు పదవి ఇవ్వాలన్నా ఆ ఎమ్మెల్యేతో సంప్రదించే సంప్రదాయం వైసీపీలో కొరవడింది. ఇక ఎంపీల సంగతి అయితే చెప్పాల్సిన పనిలేదు. వాళ్ల నియోజకవర్గంలో ఏం జరుగుతుందో వారికే తెలయని పరిస్థితి. నియోజకవర్గాల్లో సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేలు మొత్తుకుంటున్నా వాటిని పట్టించుకోవడం లేదు.ఇప్పుడు వైసీపీలోనూ, ప్రభుత్వంలోనూ ఏం జరిగినా అది జగన్ ఆదేశంతో సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అమలుపరుస్తారు. జగన్ నేరుగా రంగంలోకి దిగకుండా సజ్జలను తన వాయిస్ గా ఉపయోగించుకుంటున్నారు. పోలవరం ప్రాజెక్టు సందర్శన, నామినేటెడ్ పోస్టుల భర్తీ, ఎమ్మెల్సీల ఖరారు వంటి విషయాల్లో జగన్ ఎక్కువగా సజ్జల మీదనే ఆధారపడతారంటారు. ఆయన నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్న తర్వాతనే నిర్ణయం ప్రకటిస్తారు.ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి కీలకంగా మారారు. జగన్ తర్వాత స్థానం ఆయనదేనని చెప్పక తప్పదు. అందుకే మంత్రులతో సహా సజ్జల దర్శనం కోసం కూడా పడిగాపులు కాస్తుండటం విశేషం. జగన్ గట్టిగా నమ్మేది ఎవరినీ అంటే సజ్జల అని పార్టీలో ఏ ఒక్కరిని అడిగినా చెబుతారు. అంటే ప్రభుత్వం కేవలం సజ్జల చెప్పినట్లే నడుస్తుందని చెప్పక తప్పదు. అందుకే విపక్షాలు సజ్జలను టార్గెట్ చేశాయి. జగన్ మాత్రం మిగిలిన నేతలందరినీ డమ్మీలను చేసి సజ్జల చేత కథంతా నడిపిస్తున్నారు.

## ఏపీలో కొత్తగా 1,413 కేసులు..18 మరణాలు

అమరావతి: ఏపీలో కరోనా వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో 54,455 నమూనాలను పరీక్షించగా 1,413 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఇప్పటి వరకు నమోదైన కేసుల సంఖ్య 19,83,721కి చేరింది. తాజాగా 18 మంది కరోనా మహమ్మారికి బలవ్వగా.. మొత్తం మృతుల సంఖ్య 13,549కి పెరిగింది. మరోవైపు 1,795 మంది కరోనా నుంచి కోలుకొని డిశ్చార్జి కాగా.. రాష్ట్రంలో ప్రస్తుతం 19,549 క్రియాశీల కేసులు ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు బులిటెన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 2,52,47,884 నమూనాలను పరీక్షించినట్లు అందులో పేర్కొంది. తాజాగా చిత్తూరులో ఐదుగురు, కృష్ణా జిల్లాలో ముగ్గురు, తూర్పుగోదావరి, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఇద్దరు, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. అమరావతి: ఏపీలో కరోనా వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో 54,455 నమూనాలను పరీక్షించగా 1,413 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఇప్పటి వరకు నమోదైన కేసుల సంఖ్య 19,83,721కి చేరింది. తాజాగా 18 మంది కరోనా మహమ్మారికి బలవ్వగా..మొత్తం మృతుల సంఖ్య 13,549కి పెరిగింది. మరోవైపు 1,795 మంది కరోనా నుంచి కోలుకొని డిశ్చార్జి కాగా.. రాష్ట్రంలో ప్రస్తుతం 19,549 క్రియాశీల కేసులు ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు బులిటెన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 2,52,47,884 నమూనాలను పరీక్షించినట్లు అందులో పేర్కొంది. తాజాగా చిత్తూరులో ఐదుగురు, కృష్ణా జిల్లాలో ముగ్గురు, తూర్పుగోదావరి, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఇద్దరు, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు.




## 'అశోక గజపతిరాజును చైర్మన్‌గా తొలగించాలి'

అమరావతి: మాన్సాస్ ట్రస్ట్ చైర్‌పర్సన్‌గా తనను నియమించేలా ఆదేశాలివ్వాలంటూ ఊర్మిళ గజపతిరాజు ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించింది. ఈ సందర్భంగా ఊర్మిళ తరఫున లాయర్ మాట్లాడుతూ.. ఆనంద గజపతి రాజు మొదటి భార్య కుమార్తె



సంచాయతిను.. రెండో భార్య కుమార్తె ఊర్మిలనును ప్రభుత్వం వారసులుగా గుర్తించిందని కోర్టుకు తెలిపాడు. కనుక అశోక గజపతి రాజును చైర్మన్‌గా తొలగించి.. ఆ స్థానంలో ఊర్మిళ గజపతి రాజును చైర్మన్‌గా నియమించాలని న్యాయవాది కోర్టును కోరారు. ఈ వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

## కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటుకు సీఎం జగన్ ఆదేశం



అమరావతి: వక్ఫ్ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వక్ఫ్ భూములపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని సూచించారు. మైనారిటీ సంక్షేమశాఖపై సీఎం వైఎస్ జగన్ సోమవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో భాగంగా.. భూముల చట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే అంశాన్ని పరిశీలించాలన్నారు.వైఎస్సార్ జగనన్న సమగ్ర భూ సర్వేతో పాటు.. వక్ఫ్ ఆస్తులను కూడా సర్వే చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటుకు సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఉన్నతాధికారులు హాజరయ్యారు.మైనార్టీలకు కొత్త శ్మశానవాటికల ఏర్పాటుకు సీఎం వైఎస్ జగన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది ప్రాధాన్యతాంశంగా తీసుకుని వాటి నిర్మాణాలు చేపట్టాలని, ఇమామ్‌లు, మౌజమ్, పాస్టర్లకు సకాలంలో గౌరవ వేతనాలు చెల్లించాలని తెలిపారు. మైనార్టీలకూ సబ్ ప్లాన్ కోసం సంబంధించిన చర్యలు తీసుకోవాలని, మైనార్టీశాఖలో పెండింగ్ సమస్యలపై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మైనార్టీ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటవుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సేవలు వినియోగించుకోవాలని చెప్పారు. కర్నూలులో ఉర్దూ వర్సిటీ పనులను నాడు -నేడు తరహాలో చేపట్టాలని, ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని సీఎం అధికారుకు సూచించారు. ఉర్దూ అకాడమీ అభివృద్ధిపై ప్రణాళికలు సిద్ధి చేయాలని, షాదీఖానాల నిర్వహణను మైనార్టీశాఖకు బదిలీ చేయాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. మైనార్టీశాఖలో ఖాళీ పోస్టుల నియామకాలను.. ఆర్థిక శాఖతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. విజయవాడ - గుంటూరు పరిసరాల్లో హజ్ హౌస్ నిర్మాణానికి సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హజ్ కమిటీలు, వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని, గుంటూరు జిల్లా గత ప్రభుత్వ హయాంలో అర్థాంతరంగా నిలిచిపోయిన క్రిస్టియన్ భవన్ పనులు పూర్తి చేయాలని సీఎం జగన్ అధికారును ఆదేశించారు.

## జలసౌధలో కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల భేటీ



హైదరాబాద్: నగరంలోని జలసౌధలో కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల సమావేశం ప్రారంభమైంది. కేఆర్ఎంబీ(కృష్ణా బోర్డు), జీఆర్ఎంబీ (గోదావరి బోర్డు) ఛైర్మన్ల నేతృత్వంలో ఈ భేటీ జరుగుతోంది. ఈ సమావేశంలో బోర్డు సభ్య కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ కార్యదర్శి, ఈఎన్‌సీ, ఇంజినీర్లు హాజరయ్యారు. రెండు బోర్డుల సమావేశానికీ తెలంగాణ సభ్యులు గైర్హాజరయ్యారు. భేటీకి హాజరుకాలేమని బోర్డులకు ఇప్పటికే తెలంగాణ లేఖలు రాసింది. లేఖల ప్రతులను బోర్డు ఛైర్మన్లకు ఈ ఉదయం అధికారులు అందజేశారు. సమావేశంలో కేంద్ర జలశక్తి శాఖ జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ అమలు, కార్యాచరణ ఖరారుపై చర్చిస్తున్నారు. హైదరాబాద్: నగరంలోని జలసౌధలో కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల సమావేశం ప్రారంభమైంది. కేఆర్ఎంబీ(కృష్ణా బోర్డు), జీఆర్ఎంబీ (గోదావరి బోర్డు) ఛైర్మన్ల నేతృత్వంలో ఈ భేటీ జరుగుతోంది


ఈ సమావేశంలో బోర్డు సభ్య కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ కార్యదర్శి, ఈఎన్‌సీ, ఇంజినీర్లు హాజరయ్యారు. రెండు బోర్డుల సమావేశానికీ తెలంగాణ సభ్యులు గైర్హాజరయ్యారు. భేటీకి హాజరుకాలేమని బోర్డులకు ఇప్పటికే తెలంగాణ లేఖలు రాసింది. లేఖల ప్రతులను బోర్డు ఛైర్మన్లకు ఈ ఉదయం అధికారులు అందజేశారు. సమావేశంలో కేంద్ర జలశక్తి శాఖ జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ అమలు, కార్యాచరణ ఖరారుపై చర్చిస్తున్నారు.

## ఏపీ ప్రభుత్వంపై మరోసారి మండిపడిన హైకోర్టు




అమరావతి: ఏపీ ప్రభుత్వంపై హైకోర్టు మరోసారి మండిపడింది. కోర్టు ధిక్కారం కేసులో నలుగురు ఐఏఎస్‌లు, పంచాయితీ ప్రిన్సిపల్ సెక్రటరీ ద్వివేది, కమిషనర్ గిరిజా శంకర్, పురపాలక శాఖ సెక్రటరీ శ్రీలక్ష్మీ, ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్ హైకోర్టులో హాజరైనారు. పాఠశాలల భవనాల్లో రైతు భరోసా, పంచాయితీ భవనాలు, గ్రామ సచివాలయ నిర్మాణాలపై కోర్టు ధిక్కారణ కేసుపై న్యాయస్థానం విచారణ జరిపింది. స్కూల్ ఆవరణలో భవనాలు నిర్మించవద్దని...ఇచ్చిన ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారని కోర్టు వ్యాఖ్యానించింది. పేద పిల్లలు చదువుకునే స్కూల్స్‌లో వాతావరణ కలుషితం చేస్తున్నారని ధర్మాసనం మండిపడింది.'మీలో ఏవరైనా ఈ పాఠశాలల్లో చదువుకున్నారా' అని హైకోర్టు జడ్జి దేవానంద్ ప్రశ్నించారు. హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా నిర్మాణాలు ఎందుకు కొనసాగుతున్నాయని న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలల ఆవరణలోకి రాజకీయాలను ఎలా తీసుకెళ్తారని కోర్టు ప్రశ్నించింది. తదుపరి విచారణ ఆగస్టు 31కి వాయిదా కోర్టు వాయిదా వేసింది. ఆగస్టు 31న కూడా అధికారులంతా హాజరుకావాలని న్యాయస్థానం ఆదేశించింది. అన్ని విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నివేదిక ఇస్తామని ఏజీ కోర్టుకు తెలిపారు.

## ఉత్తమ ప్రాంతీయ ఎయిర్‌పోర్టుగా శంషాబాద్ విమానాశ్రయం



హైదరాబాద్ : రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ( ఖీఉఎం ) ఇండియాతో పాటు మధ్య ఆసియాలో ఉత్తమ ప్రాంతీయ ఎయిర్‌పోర్టు అవార్డు వరించింది. వరుసగా మూడో ఏడాది ఈ అవార్డును దక్కించుకున్నట్లు జీఎంఆర్ ( ఉఓఖీ ) వెల్లడించింది. స్కైట్రాక్స్ వరల్డ్ ఎయిర్‌పోర్టు అవార్డుల కార్యక్రమంలో ప్రకటన చేసినట్లు తెలిపింది.టాప్ -100 జాబితాలో హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు 64వ స్థానం లభించగా, శుభ్రతలో 3, ఎయిర్‌పోర్టు సిబ్బంది విషయంలో 4వ స్థానంలో, ఆసియాలో బెస్ట్ రీజినల్ ఎయిర్‌పోర్టుగా ఆర్‌జీఐఏకు 6వ ర్యాంకు వచ్చింది.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టాప్ 100 విమానాశ్రయాల్లో.. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం.. 2020లో 71వ స్థానం నిలవగా, 2021లో 64వ స్థానానికి చేరుకుంది.

## గోల్కొండ కోటపై పంద్రాగస్టు వేడుకలు.. సీఎస్ సమీక్ష

హైదరాబాద్ : ఆగస్టు 15న గోల్కొండ కోటపై నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. పంద్రాగస్టు రోజున గోల్కొండ కోటపై సీఎం కేసీఆర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నట్లు సీఎస్ తెలిపారు. ఈ నేపథ్యంలో కొవిడ్ నిబంధనలకు లోబడి ఏర్పాట్లు చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా కళారూపాలు ఉండాలని సీఎస్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పంద్రాగస్టు వేడుకలను గోల్కొండ కోటపై నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.



## 16 నుంచి ఇంటర్ సెకండియర్ రెగ్యులర్ క్లాసులు

**కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా తెరచుకోనున్న కాలేజీలు**

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 16 నుంచి ఇంటర్ కళాశాలలు తెరుచుకోనున్నాయి. ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు 16 నుంచి రెగ్యులర్ క్లాసులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే గత నెల 12 వ తేదీ నుంచి సెకండియర్ విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు కొనసాగుతున్నాయి. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా ఇంటర్ సెకండియర్ రెగ్యులర్ క్లాసులు నిర్వహించాలని కళాశాల యాజమాన్యాలకి, ప్రిన్సిపాళ్లకి ఇంటర్ బోర్డు ఆదేశాలు జారీచేసింది.



# సంపాదకీయం

మంగళవారం 10 ఆగస్టు 2021

## కరోనా కేరళలోనే ఎందుకు

దేశవ్యాప్తంగా కొత్తగా నమోదవుతోన్న కరోనా కేసుల్లో సగానికి పైగా కేరళలోనే ఉంటున్నాయి. సెకండ్ వేవ్ కేసులు తగ్గిన నెలల తర్వాత కేరళలో కేసులు ఎందుకు పెరుగుతున్నాయి..కేరళలో 2020 జనవరిలో తొలి కోవిడ్-19 కేసు గుర్తించారు.కరోనా మహమ్మారి పుట్టుకకు కారణమని భావిస్తున్న చైనాలోని వూహాన్ నగరం నుంచి వచ్చిన వైద్య విద్యార్థిలో తొలుత వైరస్ లక్షణాలు కనిపించాయి.ఆ తర్వాత కేసుల సంఖ్య స్థిరంగా పెరుగుతూ కేరళ వైరస్ హాట్‌స్పాట్‌గా మారింది.అయితే మార్చి నాటికి దేశంలోని మిగతా ఆరు రాష్ట్రాల్లో కేసుల పెరుగుదల కేరళను మించిపోయింది.టెస్ట్-ట్రేస్-ఐసోలేట్ విధానాన్ని పక్కాగా పాటించిన కేరళ కరోనా కేసుల సంఖ్యను గణనీయంగా తగ్గించింది.కరోనా తొలివేవ్ సుదీర్ఘ కాలం ఉంది. కానీ దాని వ్యాప్తిని కేరళ నియంత్రించింది.అక్కడ అధికారిక మరణాల సంఖ్య కూడా తక్కువే ఉంది. వైరస్ వ్యాప్తిని కేరళ అడ్డుకున్న విధానం అప్పట్లో అందరి ప్రశంసలు పొందింది.కానీ, ఈ వేసవిలో సెకండ్ వేవ్ కారణంగా వైరస్ వ్యాప్తి విపరీతంగా పెరిగింది. దేశంలోని ఇతర ప్రాంతాల్లో సెకండ్ వేవ్ తగ్గినప్పటికీ కేరళలో మాత్రం దాని ఉధృతి ఆగలేదు.దేశ జనాభాలో 3 శాతం ప్రజలున్న కేరళలో, ప్రస్తుతం దేశవ్యాప్తంగా నమోదవుతోన్న కేసుల్లో సగానికి పైగా కేసులు అక్కడి నుంచే వస్తున్నాయి.కేరళలో వైరస్ సోకిన వ్యక్తి నుంచి ఇతరులకు ఇన్ఫెక్షన్ వేగంగా వ్యాపిస్తోంది.ఈ పరిస్థితి కట్టడికి లాక్‌డౌన్ విధించడంతోపాటూ ఇతర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.కేరళలో ఒక నెల వ్యవధిలో నిర్వహించే మొత్తం కరోనా పరీక్షల సంఖ్యలో, పాజిటివ్‌గా తేలే వారి సంఖ్య 10 శాతానికి కాస్త ఎక్కువగానే ఉంటుంది.కేరళలో ఇప్పటివరకు 34 లక్షల పాజిటివ్ కేసులు నమోదు కాగా, 16,837 మంది వైరస్ వల్ల చనిపోయారు.ఈ గణాంకాలు అక్కడి పరిస్థితి గురించి వివరంగా చెప్పలేవని అంటువ్యాధుల నిపుణులు అంటున్నారు.దేశంలోని మిగతా ప్రాంతాల కన్నా కేరళలో ఎక్కువగా పరీక్షలు జరుగుతున్నాయని వారు చెబుతున్నారు.ఇతర రాష్ట్రాల్లో పది లక్షల జనాభాకు నిర్వహించే పరీక్షల సంఖ్యకు రెట్టింపు సంఖ్యలో కేరళ పరీక్షలు చేస్తోంది. అందుకే అది ఇన్‌ఫెక్షన్ల స్థాయిని నియంత్రించిందని చెబుతున్నారు.మిగతా రాష్ట్రాలు 30 మందిలో ఒక వైరస్ కేసును గుర్తిస్తుంటే... కేరళ మాత్రం ప్రతి ఇద్దరిలో వైరస్ సోకిన ఒకరిని గుర్తిస్తోంది.కేరళ ఎక్కువ సంఖ్యలో పరీక్షలు చేస్తోంది. తెలివిగా పరీక్షిస్తోంది. నిజమైన వైరస్ కేసుల్ని పట్టుకోవడానికి ప్రాథమిక కాంటాక్టులను గుర్తించడంతో పాటు, పరీక్షల సంఖ్యను పెంచడం కూడా ముఖ్యమే" అని ప్రముఖ వైరాలజిస్టు, డాక్టర్ గగన్‌దీప్ కాంగ్ అన్నారు.కేరళలో వైరస్ బారిన పడిన ఆరేళ్ల వయసు దాటిన వారి సంఖ్య 43 శాతమని, దేశవ్యాప్తంగా ఈ సంఖ్య 68 శాతంగా ఉన్నట్లు తాజా 'యాంటీబాడీ టెస్టుల' సర్వేలో వెల్లడైంది. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఇప్పటివరకు కరోనా కట్టడిలో కేరళ సమర్థవంతంగా పనిచేసిందని ఈ గణాంకాలు రుజువు చేస్తున్నాయి.కేసుల సంఖ్య పెరుగుతూనే ఉన్నప్పటికీ, ఆసుపత్రులు రోగులతో కిక్కిరిసిపోలేదు. సగం పడకలు ఖాళీగానే ఉన్నాయి.సర్వే నివేదిక ప్రకారం రాష్ట్రంలో కరోనా మరణాల సంఖ్య కూడా తక్కువే. భారత్‌లో మరణాల అంచనాలో కేరళ మరణాల రేటు మూడో వంతు మాత్రమే.కేరళ మొత్తం జనాభాలో 20 శాతం మందికి రెండు డోసుల వ్యాక్సీన్‌ను అందించింది.45 ఏళ్లు పైబడిన వారిలో 38 శాతం ప్రజలు కనీసం సింగిల్ డోస్ వ్యాక్సీన్‌ను తీసుకున్నారు. జాతీయ టీకా సగటుతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ.కేరళ విస్తృతంగా పరీక్షలు చేయడంతో పాటు టీకాలను వేగంగా అందిస్తోంది. పాజిటివ్ కేసుల సంఖ్యను నిజాయితీగా వెల్లడిస్తోంది. కరోనా రోగులతో ఆసుపత్రులు నిండిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది.కేరళ ప్రజలకు వ్యాక్సినేషన్ అందిస్తోన్న వేగాన్ని బట్టి చూస్తే... భవిష్యత్‌లో వచ్చే కరోనా వేవ్‌లు కేరళలో సెకండ్ వేవ్ తరహాలో తీవ్రంగా ఉండబోవు" అని ప్రముఖ హెల్త్ ఎకనమిస్ట్ డాక్టర్ రిజో ఎం జాన్ చెప్పారు.కేరళ పలు విజయవంతమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, అంటువ్యాధుల నిపుణులు ఇంకా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ పెద్ద సంఖ్యలో ప్రజలు వైరస్ బారిన పడుతున్నారు. "ఇది రాష్ట్రంలో మహమ్మారి మనుగడకు అనువైన పరిస్థితుల్ని కల్పిస్తుంది" అని డాక్టర్ గౌతమ్ మీనన్ అన్నారు.కరోనా మరణాలను తగ్గించడానికి కృషి చేస్తున్నప్పటికీ, ప్రజలు వైరస్ బారిన పడే పరిస్థితుల్లో ఉండటం ప్రమాదకరమేనని వైరాలజిస్ట్ షహీద్ జమీల్ అన్నారు.దీనివల్ల వైరస్ నుంచి కోలుకున్నాక కూడా మూడో వంతు ప్రజలు దీర్ఘకాలిక సమస్యలతో బాధపడతారు. వైరస్ వ్యాప్తి పెరుగుదల కేరళలో ఇంకా ప్రారంభ దశలోనే ఉందని ఫిజీషియన్, డాక్టర్ స్వప్నిల్ పరీఖ్ నమ్ముతున్నారు. వేగంగా వ్యాప్తి చెందే గుణమున్న డెల్టా వేరియంట్ కారణంగా వైరస్ సంక్రమణను అడ్డుకోవడం కష్టమవుతుందని పేర్కొన్నారు'ప్రస్తుతం నమోదవుతోన్న మరణాలు, ఆసుపత్రిలో చేరికలు మునుపటి ఇన్‌ఫెక్షన్‌కు సంబంధించినవి. కాబట్టి వీటి సంఖ్య తక్కువే ఉందని ఇప్పుడు సంతోషించాల్సిన అవసరం లేదు. కానీ ఇప్పుడు పాజిటివిటీ రేటు స్థిరంగా పెరుగుతోంది. అంశం' అని పరీఖ్ వివరించారు.సుదీర్ఘ కాలం పాటు వైరస్ ఉనికిలో ఉంటే ఎక్కువ మ్యుటేషన్లు ఏర్పడటానికి కారణమవుతుందని డాక్టర్ మీనన్ అన్నారు.దీనివల్ల అత్యంత ప్రమాదకరమైన కొత్త వేరియంట్లు పుట్టుకొస్తాయి. ఇవి ఇప్పటివరకు వ్యాక్సీన్ తీసుకోనివారిపై, ఇంతవరకు వైరస్ బారిన పడని వారిపై ప్రభావం చూపుతాయి. అందుకే కేసుల సంఖ్యను తగ్గించడానికి అవసరమైన చర్యలపై కేరళ దృష్టి పెట్టాలి" అని ఆయన సూచించారు.

# జాబ్ లు ఇచ్చేందుకు జగన్ ప్లానింగ్



విజయవాడ, ఆగస్టు 9, (న్యూస్ పల్స్) ఏపీలో ఇపుడు జాబ్ క్యాలండర్ మీద పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నాయి. నిజానికి జగన్ కోరి మరీ అనువు కానీ వేళ జాబ్ క్యాలండర్ ప్రకటించి కొరివితో తల గోక్కున్నారా అన్న చర్చ అయితే ఉంది. రెండేళ్ళుగా ఏపీకి ఎక్కడా ఆదాయం లేదు. కరోనా మింగిన వెలగపండుగా ఏపీ ఉంది. తేరుకునే దారీ తెన్నూ అసలు కనిపించడం లేదు. అలాంటి వేళ కొంతకాలం ఆగి అన్నీ చూసుకుని జాబ్ క్యాలండర్ విడుదల చేయాల్సింది అన్నది సొంత పార్టీ నేతల భావన కూడా. కానీ జగన్ ఒక్కసారి దూకుడు చేశారు. ఫలితంగా విపక్షాలకు చక్కని ఆయుధం దొరికింది.జగన్ ప్రతిపక్షంలో ఉన్నపుడు చెప్పిన మాట వేరు. రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నాయి. వాటిని తాను వచ్చిన వెంటనే భర్తీ చేస్తాను అని పాదయాత్రలో ప్రతీ చోటీ జగన్ హామీ ఇచ్చుకుంటూ పోయారు. ఇపుడు అధికారంలోకి వచ్చాక ఆయన జాబ్స్ ఇవ్వలేదు. సరే వేచి చూద్దమాని నిరుద్యోగులు అనుకున్నారు. కానీ జగన్ జాబ్ క్యాలండర్ పేరిట కేవలం పదివేల ఉద్యోగాలనే చూపించారు. దాంతో వారికి ఒక్కసారిగా మండిపోయింది. జాబ్స్ అంటే కనీసంగా యాభై వేల దాకా అయినా ఉంటాయని ఊహించిన వారు వీరావేశమే ఎత్తారు. దాంతో యూత్ జగన్ కి యాంటీగా మారుతోంది అన్న భయం అధికార పార్టీలో కనిపిస్తోంది.జగన్ తాను చెప్పినట్లుగానే ఏపీలో నాలుగున్నర లక్షల ఉద్యోగాలు ఇచ్చారు. అయితే ఇందులో రెండున్నర లక్షల ఉద్యోగాలు వాలంటీర్లు. ఇవి జాబ్స్ కావని, గౌరవమైన వృత్తిగానే చూడాలని జగనే ఆ మధ్య చెప్పారు. వారికి సేవామిత్ర అవార్డులు కూడా ఇచ్చి జీతాలు పెంచలేదు, ఇపుడు వాటిని ఉద్యోగాలలో కలిపితే ఎవరూ ఊరుకోరు. అయితే మరో రెండు లక్షల దాకా సచివాలయాలలో పనిచేసే స్టాఫ్ ఉన్నారు. వీరంతా కన్సాలిడేటెడ్ వేతనంతో పనిచేస్తున్నారు. వారికి పదిహేను వేల రూపాయలు దాకా నెలకు చెల్లిస్తున్నారు. ఇపుడు వీరిలో నాలుగవ వంతు మందికి ప్రోబేషన్ ఇచ్చి పర్మనెంట్ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందిట. దాంతో వీరు నక్కను తొక్కారు అంటున్నారు.వీరికి అర్జంటుగా పరీక్షలు నిరహిస్తున్నారు. వాటిలో పాస్ అయిన వారికే ప్రొబేషన్ అంటున్నారు. అలాగే వారి పనితీరు మీద నివేదికలు కూడా తీసుకుంటున్నారు. ఇలా అన్నీ సరిపోయిన వారిలో యాభై వేల మందికి ప్రొబేషన్ ఇచ్చి కొన్నాళ్ళ పాటు మరింత హెచ్చు జీతంతో పనిచేయించుకుంటారు. వారిని దశలవారీగా పర్మనెంట్ చేస్తామని చెబుతున్నారు. అంటే ప్రభుత్వ ఉద్యోగమే అన్న మాట. ఒక విధంగా జగన్ తన మాట నిలబెట్టుకున్నారు అన్నడానికి ఈ ఉద్యోగాల పర్మనెంట్ ని చూపిస్తారు అంటున్నారు. సరే యాభై వేల మంది సర్కార్ ఉద్యోగులు అవుతారు కానీ బయట లక్షల్లో ఉన్న నిరుద్యోగులు వీరిని చూసి ఆగుతారా అంటే వారికి కూడా సచివాలయ ఉద్యోగాలలోనే అవకాశాలు ఇస్తారని అంటున్నారు. అంటే ఇకమీదట జాబ్స్ అంటే జగన్ మానసపుత్రిక అయిన సచివాలయాల్లోనేనా అన్న మాట వినిపిస్తోంది. అయితే జగన్ మాత్రం ఇస్తే తన బ్రెయిన్ చైల్డ్ సచివాలయాల్లోనే జాబ్స్ ఇవ్వాలి అన్నట్లుగా డెసిషన్ తీసుకున్నారు అంటున్నారు. చూడాలి మరి ఈ ప్లాన్ ఎలా సక్సెస్ అవుతుందో ఏపీలోని నిరుద్యోగ యువత ఎలా శాంతిస్తారో.

# ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యే





కర్నూలు, ఆగస్టు 9, (న్యూస్ పల్స్)ఆ నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య ఆధిపత్యపోరు కొనసాగుతూనే ఉంది. ఎవరూ ఎక్కడా తగ్గడం లేదు. తగ్గితే పరపతి పోయినట్టే అనుకుంటున్న ఈ ఇద్దరు నేతలు ఢీ అంటే ఢీ అంటూనే ఉన్నారు. ఇద్దరి మధ్య సయోధ్య కోసం హైకమాండ్ చేసిన ప్రయత్నాలు ఫలించడం లేదు. విబేధాలు ఇలాగే కొనసాగితే పార్టీకి ఇబ్బందులు తప్పవా? ఇంతకీ ఎవరు వారు?కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మధ్య తలెత్తిన విబేధాలు తరచూ వీధికెక్కుతూనే ఉన్నాయి. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న ఎస్వీ మోహన్‌రెడ్డి.. మధ్యలో టీడీపీలోకి వెళ్లి తిరిగి వైసీపీలోకి వచ్చారు. 2019 అసెంబ్లీ ఎన్నికల సమయంలో సహకరించాలని ఎస్వీ మోహన్‌రెడ్డి ఇంటికి వెళ్లి మద్దతు కోరారు హాఫీజ్‌ఖాన్. ఆ తర్వాత ఇద్దరూ వారం రోజులు కూడా కలసి ఉన్నది లేదు. ఎన్నికల ప్రచారంలోనే ఇద్దరి మధ్య విబేధాలు వచ్చాయి. ఇంతలో ఎమ్మెల్యేగా హాఫీజ్‌ఖాన్ గెలిచాక ఎస్వీని దూరం పెట్టారు.ఇద్దరు వర్గీయులు పరస్పరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్న ఉదంతాలు ఉన్నాయి. తన ప్రమేయం లేకుండా కొందరిని వైసీపీలో చేర్చుకుంటున్నారని ఎస్వీపై పార్టీ పెద్దలకు ఫిర్యాదు చేశారు ఎమ్మెల్యే. మరోవైపు మున్సిపల్ కార్పొరేషన్‌లో తన పనులు చేయవద్దని ఎమ్మెల్యే చెప్పారనేది ఎస్వీ వర్గీయుల ఆరోపణ. ఈ విభేదాల కారణంగానే మొన్నటి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కొందరు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులు ఓడిపోయారు. అభ్యర్థుల ఎంపికలో ఏర్పడిన ప్రతిష్ఠంభనను సైతం పార్టీ పెద్దలే తొలగించారు. కానీ.. రెండు వర్గాలు రెబల్స్‌ను ప్రోత్సహించి కూర్చున్న కొమ్మనే నరుక్కునే ప్రయత్నం చేశాయి. జిల్లా ఇంచార్జి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సజ్జల రామకృష్ణ రెడ్డి స్థాయిలో పంచాయతీలు జరిగినా సయోధ్య కుదరలేదు.తాజాగా కర్నూలులో వైసీపీ జెండా ఆవిష్కరణ హాఫీజ్ ఖాన్, ఎస్వీ మోహన్ రెడ్డి మధ్య విబేధాలకు ఆజ్యం పోసింది. కర్నూలు ఓల్డ్ సిటీలో ఎస్వీ వర్గీయులు వైసీపీ జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యేకు ఆహ్వానం లేదట. ఫ్లెక్సీలలో ఎమ్మెల్యే ఫొటోలు కూడా లేవట. ఈ చర్యలు హాఫీజ్‌ఖాన్ అనుచరులకు ఆగ్రహం కలిగించింది. ఎమ్మెల్యే వర్గానికి చెందిన స్థానిక కార్పొరేటర్, మరికొందరు కలిసి ఆ ఫ్లెక్సీలను తొలగించడంతో ఉద్రిక్తతలకు దారితీసింది. విషయం తెలుసుకుని ఎస్వీ వర్గీయులు అక్కడికి చేరుకోవడంతో పోలీసుల ఎంట్రీ తప్పలేదు. ఇరువర్గాలకు పోలీసులు నచ్చజెప్పినా ఎవరూ వినలేదట. చివరకు ఎస్వీకి ఫోన్ చేసి.. జెండా ఆవిష్కరణ వాయిదా వేసుకోవాలని పోలీసులు కోరడంతో.. ఘర్షణ తప్పింది. కాకపోతే ఫ్లెక్సీల తొలగింపుపై ఎస్వీ వర్గీయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.జెండా ఆవిష్కరణ వివాదంపై రెండు వర్గాల వాదన వేర్వేరుగా ఉందట. పార్టీ పెద్దలకు ఎవరి వాదన వారు వినిపించారట. తనను పిలవకపోయినా.. కనీసం స్థానిక కార్పొరేటర్‌కైనా చెప్పాలి కదా అని హాఫీజ్‌ఖాన్ ప్రశ్నించారట. అయితే వైసీపీ జెండా ఆవిష్కరణకు ఎమ్మెల్యే పర్మిషన్ తీసుకోవాలా అని ఎస్వీ నిలదీశారట. కర్నూలులో జెండా ఆవిష్కరణ మాత్రమే కాదు.. చాలా సందర్భాల్లో ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి వర్గీయుల మధ్య విబేధాలు భగ్గుమంటున్నాయి. నిత్యం వివాదాలతో రచ్చకెక్కుతున్నారు. మరి.. ఈ ఆధిపత్యపోరుకు పార్టీ పెద్దలు ఎలాంటి పరిష్కరం సూచిస్తారో చూడాలి.

# రాజకీయ నిరుద్యోగుల లెక్కలు సరి చేస్తారా?

విశాఖపట్టణం, ఆగస్టు 9, (న్యూస్ పల్స్) నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలండర్ అని జగన్ ఈ మధ్య విడుదల చేశారు. నిరుద్యోగులకు అది తీరని అన్యాయం చేసే జాబ్ లెస్ క్యాలండర్ అంటూ విపక్షం ఎకసెక్కం ఆడింది. అయితే ఎంతో కొంత నిరుద్యోగ బాధ దానితో తీరడం ఖాయం. మరి ఇపుడు జగన్ సొంత పార్టీలో రాజకీయ నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలండర్ రెడీ చేస్తున్నారు. విశాఖ జిల్లాలో చూసుకుంటే చాలా మంది అలా ఉన్నారు. వీరంతా పదవుల కోసం చకోర పక్షుల్లా గత రెండేళ్ళుగా ఎదురుచూస్తున్నారు. మరి వీరిలో ఎవరికి పదవులు దక్కుతాయి అన్న చర్చ మొదలైంది.విశాఖ జిల్లాలో ఎన్నికల ముందు చేరిన వారు, ఆనక వచ్చిన వారు చూస్తే కొండవీటి చాంతాడు అంత జాబితా ఉంది. మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, తిప్పల గురుమూర్తి రెడ్డి, పంచకర్ల రమేష్ బాబు, డాక్టర్ ఎస్ అ రహమాన్, మళ్ళ విజయప్రసాద్, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ఉంటే, పార్టీ నాయకులు చూస్తే వంశీ క్రిష్ణ శ్రీనివాస్ యాదవ్, అక్రమాని విజయనిర్మల, ద్రోణం రాజు శ్రీవాత్సవ, పేడాడ రమణికుమారి, దాడి రత్నాకర్, విశాఖ డైరీ డైరెక్టర్ ఆడారి ఆనంద్, చింతకాయల సన్యాసిపాత్రుడు వంటి వారున్నారు. వీరంతా పదవుల మీద గంపెడు ఆశలు పెట్టుకున్నారు. మరి వీరిలో కొందరిని పదవువులు వరించాయి. మరికొందరిని పక్కనపెట్టారు.ఎవరికి పదవి ఇవ్వాలన్నా కూడా సామాజిక సమీకరణలకే జగన్ పెద్ద పీట వేస్తారు అన్నది తెలిసిందే. దాంతో తమకు ఉన్న అర్హతలను ఒకటికి పదిమారులు వీరంతా చూసుకుంటున్నారు. అలాగే ఎంపీ విజయసాయిరెడ్డిని వీరంతా కలసి తన విన్నపాలను కూడా తెలియచేస్తున్నారు. అయితే ఫైనల్ డెసిషన్ జగన్ దే కాబట్టి ఆయన ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంటారు అంటున్నారు. అదే సమయంలో వీరంతా రేపటి ఎన్నికల్లో పార్టీకి ఎంతవరకూ ఉపయోగపడతారు అన్న ఆలోచనలు కూడా అధినాయకత్వం చేస్తోంది అంటున్నారు. ఇటీవల జరిగిన నామినేటెడ్ పోస్టుల భర్తీ లో ఈ విషయం స్పష్టమయింది.ఇవన్నీ పక్కన పెడితే జగన్ మొదటి నుంచి పార్టీతో ఉన్న వారికే ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నారుట. అదే కనుక జరిగితే ఎన్నికల ముందు, తరువాత వచ్చి చేరిన వారికి మొండి చేయి తప్పదు అంటున్నారు. అదే సమయంలో టీడీపీ నుంచి వెల్లువలా నాయకులు వచ్చి చేరారు. వీరిలో సమర్థులు, విదేయత ఉన్న వారికే చాన్స్ అంటున్నారు. అందరికీ ఇస్తూ పోతే అసలైన నాయకులు ఇబ్బంది పడతారు అన్నది హై కమాండ్ భావనగా ఉందిట.అందువల్లపాత, కొత్త వారిని కలుపుకుని విధేయత, సమర్ధతకే పట్టం కడతారు అంటున్నారు. త్వరలో భర్తీ కానున్న ఎమ్మెల్సీ పోస్టులు ఎవరికి దక్కుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

# కల్లోలం సృష్టించనున్న ప్రకృతి వైపరీత్యాలు

న్యూఢిల్లీ ఆగష్టు 9 ();: ఇక నుంచి ప్రకృతి వైపరీత్యాలు తరచూ సంభవిస్తూనే ఉంటాయని ఈ ఐపీసీసీ రిపోర్ట్ తేల్చి చెప్పింది. పర్యావరణంలో వస్తున్న మార్పులతో మానవాళికి పెను ముప్పు తప్పదని క్లైమేట్ చేంజ్ పై ఇంటర్-గవర్నమెంటల్ ప్యానెల్(ఐపీసీసీ) తన తాజా రిపోర్ట్‌లో హెచ్చరించింది. రానున్న రెండు దశాబ్దాల్లోనే భూమి 1.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత స్థాయిని అందుకుంటుందని ఈ రిపోర్ట్ స్పష్టం చేసింది. పర్యావరణ మార్పులకు కర్బన ఉద్గారాలు, మానవాళి చేపడుతున్న కార్యకలాపాలే ప్రధాన కారణాలని నివేదిక తెలిపింది. 2013లో ఇచ్చిన నివేదికకు ఇది కొనసాగింపు. ది సిక్త్ అసెస్‌మెంట్ రిపోర్ట్ (ఏఆర్6) క్లైమేట్ చేంజ్ 2021: ద ఫిజికల్ సైన్స్ బేసిస్ పేరుతో ఈ నివేదికను విడుదల చేశారు. ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలోనూ పర్యావరణ మార్పులు చోటు చేసుకుంటున్నట్లు ఈ రిపోర్ట్ వెల్లడించింది. ఈ రిపోర్ట్‌ను ఐపీసీసీలోని 195 దేశాల ప్రభుత్వాలు ఆమోదించాయి.. గ్లోబల్ వార్మింగ్ 1.5 డిగ్రీస్ సెల్సియస్‌కు చేరుకుంటే.. వడగాల్పులు, వేసవి కాలం ఎక్కువగా ఉండటం, శీతాకాలం తగ్గడం వంటివి జరుగుతాయి. ఇది 2 డిగ్రీల సెల్సియస్‌కు చేరితే.. విపరీతమైన వేడిమి మనుషుల ఆరోగ్యంపై, వ్యవసాయంపై తీవ్ర దుష్ప్రభావాలను చూపిస్తుంది. వందేళ్ల కిందటితో పోలిస్తే దశాబ్దంలో ఒకసారి భారీ వర్షాలు కురిసే అవకాశాలు 1.3 రెట్లు పెరిగాయి.21వ శతాబ్దంలో సముద్ర మట్టాలు పెరగడం ఇలాగే కొనసాగి.. తీర ప్రాంతాల ముప్పు ముంపు పెరుగుతూనే ఉంటుందని ఈ రిపోర్ట్ తెలిపింది. సముద్ర మట్టాలు పెరగడం, తీరం కోతకు గురవడం వంటివి గతంలో వందేళ్లకోసారి కనిపిస్తే.. ఈ శతాబ్దం ముగిసేనాటికి అది ప్రతి ఏటా కనిపించే ప్రమాదం ఉన్నదనీ హెచ్చరించింది.పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవాళి మనుగడం ప్రశ్నార్థకం కానుందని ఈ ఐపీసీసీ నివేదిక తేల్చి చెప్పింది. తరచూ ప్రకృతి వైపరీత్యాలతో భూమి అతలాకుతలం కానుందని హెచ్చరికలు జారీ చేసింది. భూమి ఉష్ణోగ్రత 4 డిగ్రీల సెల్సియస్ పెరిగితే.. ప్రతి ఒకటి లేదా రెండేళ్లకు వడగాల్పులు మానవాళిని ఉక్కిరిబిక్కిరి చేయనున్నాయి. అంతేకాకుండా ధృవప్రాంతాల్లో మంచు వేగంగా కరిగి సముద్ర మట్టాలు విపరీతంగా పెరిగిపోనున్నాయి.గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీలకు పరిమితం చేయడం ద్వారా పర్యావరణ మార్పులకు అడ్డుకట్ట వేయవచ్చని ఈ రిపోర్ట్ తెలిపింది. 2040 నాటికి ప్రపంచవ్యాప్తంగా కర్బన ఉద్గారాలను జీరోకి తీసుకువచ్చినా గ్లోబల్ వార్మింగ్ 1.5 డిగ్రీలకు చేరే అవకాశాలు మూడింట రెండు వంతులు ఉంటుంది. ఒకవేళ 2050 నాటికి ఈ లక్ష్యాన్ని సాధిస్తే మూడింట ఒక వంతు అవకాశాలు ఉంటాయి

# అంతా మేమే అంటున్న బీజేపీ - భగ్గుమంటున్న వైసీపీ

నెల్లూరు, ఆగస్టు 9, (న్యూస్ పల్స్) జగన్ మీద విమర్శలు చేయడానికి విపక్షాలు కొత్త పదాలను ఎంచుకుంటున్నాయి. జగన్ ని మామూలుగా అంటే జనాల నుంచి రియాక్షన్ లేదు. అదే సమయంలో ఆయన పథకాలు అమలు చేసుకుంటూ పోతున్నారు. వాటికి ఎవరు కాదన్నా జనాల్లో బాగానే ఇంపాక్ట్ ఉంది. అందుకే జగన్ ని ఈ విషయంలో తిట్టలేకపోతున్నారు. వేరేగా మాట్లాడుతూ విమర్శలు చేస్తున్నారు. అది టీడీపీ అయినా బీజేపీ అయినా మరో పార్టీ అయినా కూడా అంతే. ఇదిలా ఉంటే ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ సోము వీర్రాజు ఈ విషయంలో సరికొత్తగా మాట్లాడుతున్నారు .కేంద్రం పథకాలను జగన్ పేరు మార్చి ఏపీలో అమలు చేసుకుంటూ గొప్పలు పోతున్నారని సోము వీర్రాజు విమర్శిస్తున్నారు. నిజానికి నాడు నేడు వంటి విద్యా కార్యక్రమాలకు కేంద్రం ఇస్తున్న నిధులే కారణమని ఆయన అంటున్నారు. అదే విధంగా స్కూల్ యూనిఫారాల నుంచి అన్నీ కూడా కేంద్రమే నిధులు ఇస్తూంటే జగన్ మాత్రం తామే చేసినట్లుగా చెప్పుకోవడం దారుణమని ఆయన అంటున్నారు. ఈ విషయంలో జగన్ చంద్రబాబుని మించిపోయా రనికూడా సోము హాట్ కామెంట్స్ చేస్తున్నారు. బాబు డబుల్ స్టిక్కర్ వేస్తేజగన్‌ట్రిపుల్‌స్టిక్కర్‌వేసి మావే అన్నీ అంటూ బల్ల గుద్దుతున్నారట.సరే కొంతసేపు ఆయా పథకాలు అన్నీ కూడా కేంద్రం ఇచ్చిన నిధులతోనే అమలు అవుతున్నాయనుకున్నా కూడా దేశంలో ఏపీతో సహా అన్ని రాష్ట్రాలూ కూడా తమ పథకాలుగానే వాటిని అమలు చేసుకుంటున్నాయి అన్నది సోము గుర్తించాలిగా. అంతే కాదు, నాడు నేడు వంటి జగన్ ప్రవేశపెట్టిన కొత్త పథకాన్ని దేశంలో మరో రాష్ట్రంలో సోము చూపించగలరా అంటున్నారు వైసీపీ నేతలు. ఇక ఏపీలో ప్రతీదీ తామే చేస్తున్నామని బీజేపీ చెప్పుకోవడం వల్ల జనాలు కొత్తగా టర్న్ అయ్యేది కూడా ఏమీ ఉండదు, పైగా కేంద్రం రాష్ట్రాలకు నిధులు ఇవ్వడం కామనే అన్న భావన కూడా ఉంటుంది. వీటి కంటే గట్టి మేలు చేసే పథకాలను కేంద్రం నుంచి సోము మంజూరు చేయించవచ్చు కదా అన్నదే సగటు ఏపీ జనాల సూటి ప్రశ్న.ఏపీకి ప్రత్యేక హోదా ఇవాల్సింది కేంద్రం. ఆ సంగతి అందరికీ తెలుసు. ఒక వేళ హోదా ఇస్తే మేమే ఇచ్చామని జగన్ ఎక్కడా చెప్పుకోలేరు. చెప్పుకున్నా కూడా జనాలు అసలు నమ్మరు. అదేవిధంగా పోలవరం లాంటి జాతీయ ప్రాజెక్టులకు పూర్తి నిధులు ఇచ్చి అక్కడ వాజ్ పేయ్ బొమ్మనో, మోడీ బొమ్మనో పెట్టించుకుంటే గోదావరి జిల్లాల్లో రాజకీయం టర్న్ అవుతుంది కదా. విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ పరం చేయమని చెప్పినా కూడా బీజేపీ మీద కొంత సానుభూతి వస్తుంది కదా. మరి ఆ పని చేయకుండా కేంద్రం నిధులు ఇస్తోంది అంటూ ఊకదంపుడు కబుర్లు చెబితే బీజేపీని జనాలు ఎందుకు పట్టించుకుంటారు అన్నదే ప్రజల ప్రశ్న.

# ఎయిడెడ్.... ఆర్డినెన్స్ రిలీజ్ చేసిన సర్కార్

విజయవాడ, ఆగస్టు 9, (న్యూస్ పల్స్) విద్య వ్యవస్థలో 'ఎయిడెడ్' శకం ముగుస్తోంది. ఎయిడెడ్ విద్యాసంస్థలను మూసివేసేందుకు కావాల్సిన అధికారాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. దీనిలో భాగంగానే ఈ విద్యాసంస్థలకు అందించే సాయాన్ని నిలుపుదల చేసి, సిబ్బందిని వెనక్కు తీసుకోనుంది. దీంతో ఏళ్ల చరిత్ర కలిగిన ఎయిడెడ్ విద్యాసంస్థలు ఒక్కొక్కటిగా కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం నెలకొంది. విద్యాసంస్థలకు ఉన్న ఆస్తులను ప్రభుత్వానికి ఇవ్వాలని, లేదంటే ప్రైవేట్ యాజమాన్యాల కింద నిర్వహించుకోవాలని ఎయిడెడ్ యాజమాన్యాలకు రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే చెప్పింది. దీంతో ప్రైవేట్‌గానే ఉంటామని ఎక్కువ శాతం యాజమాన్యాలు చెప్పాయి. తాజాగా జారీ చేసిన ఆర్డినెన్స్‌లో ఆర్థిక సాయాన్ని నిలిపివేస్తున్నట్లు, ప్రభుత్వ సిబ్బందిని వెనక్కి తీసుకోనున్నట్లు పేర్కొంది. ఈ నిర్ణయంతో ఈ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారనుంది. రాష్ట్రంలో ఎయిడెడ్ విద్యాసంస్థల్లో 4.80లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. 1972 పాఠశాలల్లో 1,97,291 మంది విద్యార్థులు, 120 జూనియర్ కళాశాలల్లో 31వేల మంది, 137 డిగ్రీ కళాశాలల్లో 2.50లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ విద్యార్థులందరినీ ఎక్కడ చేర్చాలి, వాళ్ల పరిస్థితి ఏంటనే దానికి ప్రభుత్వం వద్ద సమాధానం లేదు. ఇప్పటికే ఎయిడెడ్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లను ప్రభుత్వం నిలిపేసింది.ఎయిడెడ్ పాఠశాల సిబ్బంది ప్రభుత్వ పాఠశాలల్లో కలపడం వల్ల నిరుద్యోగుల్లో ఆందోళన నెలకొంది. 1972 పాఠశాలల్లో సుమారు 11వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఇప్పుడు వీరిని ప్రభుత్వ పాఠశాలల్లో సర్దుబాటు చేయడం వల్ల కొత్త పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఉండవని ఆందోళన వ్యక్తమవుతోంది.

# కూతురి వరస అమ్మాయితో ప్రేమ

## ఆత్మహత్య చేసుకున్న యువకుడు

చిత్తూరు ఆగస్టు 9, (న్యూస్ పల్స్) చిత్తూరుజిల్లా కలికిరి మండలం,గుండ్లూరు పంచాయతీ లోవింత సంఘటన చోటుచేసుకుంది. కొర్ణమిట్టపల్లి గ్రామానికి చెందిన సుబ్బయ్యకుమారుడు అశోక్ కుమార్ తిరుపతి లో ప్రైవేట్ ఆసుపత్రిలో టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు. తన పెద్దనాన్న మనవరాలు(వరుసకు కూతురు)అయిన అమ్మాయిని ప్రేమించాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు అతడిని మందలించారు. ప్రేమించాడు. పెళ్లి చేసుకోవాలనుకొన్నాడు. తల్లిదండ్రులు అంగీకరించక పోవడంతో తిరుపతికి వెళుతున్నాను అంటూ మూడు రోజుల క్రితం మాయమయ్యా డు. మనస్తాపం చెంది, గ్రామ సమీపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కన్నవారు కాదనడంతో కానరాని లోకాలకు వెళ్లి కన్నీళ్లు మిగిల్చాడు.

# ఏపీ కాంగ్రెస్ కు నేతలు కావలెను..?

విజయవాడ, ఆగస్టు 9, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు రాహుల్ గాంధీ? ఈ నెల 11న ఏపీ కాంగ్రెస్ నేతలతో వరుస భేటీలు జరగనున్నాయి.. 11 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుంచి విడివిడిగా ఏపీ సీనియర్ నేతలతో ముఖాముఖి సమాలోచనలు జరపనున్నారు రాహుల్ గాంధీ.. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నుంచి రాష్ట్ర నేతలకు పిలుపు అందింది.. ఆ తర్వాత ఏపీ కాంగ్రెస్ పలు కీలక మార్పులు చేర్పులు జరగనున్నాయని తెలుస్తోంది.. పీసీసీ నూతన అధ్యక్షుడు నియామకంపై రాహుల్ చర్చలు జరపనున్నారు.రాష్ట్ర నేతలతో ఏపీలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై చర్చించనున్నారు రాహుల్ గాంధీ.. పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్ర నేతల ఆలోచనలు, అభిప్రాయాలను నేరుగా తెలుసుకోనున్న ఆయన.. రాష్ట్ర నేతల అభిమతం తెలుసుకున్న తర్వాత కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.. ఈ నెల 11న హస్తినకు రావాలంటూ.. ఇప్పటికే.. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి డా. చింతా మోహన్, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్ర రావును ఆదేశించింది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం. కాగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ ఏర్పాటు తర్వాత తన ప్రభావాన్ని పూర్తిగా కోల్పోయింది.. కష్టసమయంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి లాంటివారు పార్టీ పగ్గాలు తీసుకుని లాక్కొచ్చారు.. ఆ తర్వాత శైలజానాథ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ పీసీసీ చీఫ్‌గా రేవంత్‌రెడ్డిని నియమించడంతో.. పార్టీలో కొత్త ఊపు వచ్చింది.. ఈ నేపథ్యంలో ఏపీలో పార్టీలో జోష్ పెంచాలంటే ఏం చేయాలని అనేదానిపై దృష్టిసారించారు రాహుల్ గాంధీ.

# స్టేట్ మెంట్ల వరకే పవనిజమా



గుంటూరు, ఆగస్టు 9, (న్యూస్ పల్స్) నాయకుడంటే విశ్వాసం ఉండాలి. అతను తమ వెంట ఉంటాడన్న నమ్మకం ఉండాలి. కానీ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం ఈ విశ్వాసాన్ని పొందలేకపోతున్నారు. సీజన్డ్ పొలిటీషియన్ గా మారిపోయారు. వచ్చినప్పుడు భారీ డైలాగులను చెప్పే పవన్ కల్యాణ్ ఆ తర్వాత ఆ వైపే చూడరన్న విమర్శలున్నాయి. ఆ కాసేపు పూనకం వచ్చిన వాడిలా ఊగిపోతారని ఆ తర్వాత మామూలేనన్నది పవన్ కల్యాణ్ పై వస్తున్న విమర్శ.రాజధాని అమరావతి రైతులకు అండగా నిలుస్తానని పవన్ కల్యాణ్ హడావిడి చేశారు. వారివద్దకు వెళ్లి పెరుగన్నం తిని మరీ డైలాగులు కొట్టారు. అంతే కట్ చేస్తే మళ్లీ అటువైపు చూడలేదు. ఇక బీజేపీతో పొత్తు సందర్భంగా అమరావతి నుంచి విజయవాడ వరకూ రాజధాని రైతులకు మద్దతుగా పాదయాత్ర చేస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. పొత్తు కుదిరే ఏడాదిన్నర అయింది. ఇప్పటి వరకూ ఆ ఊసే లేదు.పవన్ కల్యాణ్ చెప్పేది ఒకటి చేసెదొకటి అని రాజధాని రైతులు సయితం విమర్శలు చేస్తున్నారు. ఆయన సమయానికి అనుగుణంగా స్టేట్ మెంట్స్ ఇస్తారని ఆ తర్వాత దాని ఊసే ఉండదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు మళ్లీ విజయవాడ వచ్చి తాజాగా మళ్లీ హమీలిచ్చి వెళ్లిపోయారు. పక్కా ఇళ్ల నిర్మాణంపై మోసం, జాబ్ క్యాలండర్ పై ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దయెత్తున ఉద్యమిస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు.కానీ దీనిపై నిరుద్యోగులు సయితం పెదవి విరుస్తున్నారు. ఎప్పుడు, ఎలా? అనేది లేకుండా స్టేట్ మెంట్ ఇచ్చి వెళ్లిపోవడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. పవన్ కల్యాణ? తొలి నుంచి అంతే. ఒక సమస్యపై పోరాడింది లేదు. ప్రజల పక్షాన నిలిచింది లేదు. ఒక్క రోజు హడావిడి చేయడం మినహా ఆయన ప్రజల్లో ఎక్కువ సేపు ఉండలేరన్నది జనాల్లో విన్పిస్తున్న కామెంట్. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ తన వైఖరిని మార్చుకోవాలని జనసేన నేతలు కూడా కోరుతున్నారు.

# బోలేరో బీభత్సం ఒకరు మృతి..

## మరోకరికి తీవ్రగాయాలు

గన్నవరం కృష్ణాజిల్లా గన్నవరం పెట్రోలు బంకు సమీపం గల సంగం డైయిరీ పార్లర్ వద్ద జాతీయ రహదారి పై బోలేరో వాహనం బీభత్సం సృష్టించింది. బోలేరో వాహనం అదుపు తప్పి ఒక ద్విచక్రవాహనాన్ని, నడుచుకుంటూ వెళ్తున్న మరో పాదచారిని ఢీకొట్టింది. దాంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు గన్నవరం మండల దావాజీగూడెంకి చెందిన కొండయ్య(60) గా గుర్తించారు. . మృతుడు పెట్రోల్ బంకులో పనిచేస్తున్నాడు. బైక్ పై ప్రయాణం చేస్తున్న వ్యక్తి కి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న గన్నవరం ఎస్.ఐ పురుషోత్తమ్ ప్రమాదస్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తి ని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి గన్నవరం ఎస్సీకాలనీ కి చెందిన తిరువీధి రవి (48)..పోస్టుమార్టం నిమిత్తం కొండయ్య మృతదేహాన్ని ప్రైవేటు వాహనంలో గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హైవే పెట్రోలింగ్ సిబ్బంది వాహనాలకు ఇబ్బంది లేకుండా క్లియర్ చేశారు. పూర్తి వివరాలు సేకరించి కేసు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

# క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలి

## నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్

నెల్లూరు ఆగస్టు 9, (న్యూస్ పల్స్) క్రీడలను మరియు క్రీడాకారులను ప్రోత్సహించాలని నెల్లూరు జిల్లా నెహ్రూ యువకేంద్ర కోఆర్డినేటర్ ఆకుల మహేందర్ రెడ్డి పేర్కొన్నారు . నెల్లూరు నగరంలోని స్థానిక స్వతంత్ర పార్కులో సోమవారం గౌతమబుద్ధ వాకర్స్ అసోసియేషన్ నిర్వహించిన టోక్యో ఒలింపిక్ క్రీడల్లో విజయం సాధించిన భారతీయ క్రీడాకారుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు క్రీడలను ప్రోత్సహించాలన్నారు.టోక్యో ఒలింపిక్స్ విజేతలకు అభినందనలు తెలియజేసిన గౌతమ బుద్ధ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జయప్రకాష్ మరియు ప్రధాన కార్యదర్శి అరవ రాయప్ప. టోక్యో ఒలింపిక్స్‌లో జావెలిన్ త్రోలో బంగారు పతకం సాధించిన నీరజ్ చోప్రా మరియు ఇతర భారత్ పతక విజేతలను అభినందించారు. మన దేశం నుండి అథ్లెటిక్స్‌లో తొలి ఒలింపిక్ బంగారు పతకాన్ని సాధించడం ద్వారా నీరజ్ చోప్రా ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేశారు అని అన్నారు. భవిష్యత్తులో ఇతను మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నామన్నారు. మనదేశం గర్వ పడేలా ఉత్తమ ప్రతిభ కనబరచి, ఒలింపిక్ పతకాలు సాధించిన కుస్తీలో కాంస్య పతకం సాధించిన బజరంగ్ పునియా, రెజ్లర్ (57 కేజీ) రవి కుమార్ దహియా (సిల్వర్), వెయిట్ లిఫ్టర్ మీరాబాయ్ చాను (సిల్వర్), షట్లర్ పివి సింధు (కాంస్యం), వెల్టర్-వెయిట్ బాక్సర్ లోవ్లినా బోర్గోహైన్ (కాంస్యం) మరియు భారత హాకీ జట్టు (కాంస్యం)లకు అభినందనలు తెలుపుతూ, వారి విజయం యువ క్రీడాకారులను ప్రోత్సహాన్ని, మన దేశానికి గొప్ప పురస్కారాలు మరియు గౌరవాన్ని తీసుకురావలన్న స్ఫూర్తిని వారికిస్తుందని అన్నారు. యువత , విద్యార్థులు క్రీడల్లో చురుకుగా

పాల్గొనేలా తల్లిదండ్రులు , కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు నయీం ఖాన్ పి. నాగరాజులను ఘనంగా సత్కరించారు. రోగ నిరోధక శక్తిని పెంచే ఆనందయ్య మందును సతీష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి రామ్మోహన్ ఉపాధ్యక్షుడు బండి ప్రసాద్ అల్లూరి సీతారామరాజు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు రమాదేవి పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ సీనియర్ జర్నలిస్ట్ కే .దయ శంకర్. నెల్లూరు జిల్లా రచయితల సంఘం జాయింట్ సెక్రటరీ డీటీ హరికృష్ణ, రూట్స్ చైర్మన్ రసూల్, రాజేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 3వ స్థానం కైవసం చేసుకున్న కెనరా బ్యాంక్



## గొలగమూడి లో అంబరాన్నంటిన సంబరాలు

నెల్లూరు ఆగస్టు 9, (న్యూస్ పల్స్) భారతదేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటైన కెనరా బ్యాంకు, 4 వ స్థానం నుంచి 3వ స్థానం కైవసం చేసుకుంది. దీని యొక్క గ్లోబల్ వ్యాపారం 17.06 లక్షల కోట్లతో ఈ యొక్క అచీవ్మెంట్ సాధ్యమైంది. ఈ శుభ సందర్భంగా కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జీ.వి. మనిమరాన్ అధ్యక్షతన నెల్లూరు జిల్లా , గొలగమూడి బ్రాంచ్ లో ఆయన చేతుల మీదగా కేక్ కట్ చేయడంతో సంబరాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో కెనరా బ్యాంకు ఉన్నత శిఖరాలను అధిగమించాలని, వినియోగదారులకు నాణ్యమైన , నమ్మకమైన విస్తృతమైన బ్యాంకు సేవలను అందించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు . ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎల్ వి ప్రభాకర్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. బ్యాంక్ అభివృద్ధికి, కార్యక్రమ నిర్వహణకు సహకరించిన బ్యాంకు సిబ్బంది అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జీ.వి .మని రామన్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వై వి రాంప్రసాద్ రెడ్డి, రీజినల్ సెక్రటరీ వీరేంద్ర నాథ్ రెడ్డి, ఓబీసీ రీజినల్ సెక్రటరీ బత్తల నవీన్ కృష్ణ యాదవ్, బ్రాంచ్ మేనేజర్ సురేష్, సభ్యులు చైతన్య, ప్రదీప్, సాయి. శివ తదితరులు పాల్గొన్నారు.

# నీటి కాలువలో శివుని విగ్రహం ప్రత్యక్షం

## ఆ దేవుని మహిమే అంటున్న స్థానికులు

నెల్లూరు ఆగస్టు 9, (న్యూస్ పల్స్) నెల్లూరు జిల్లా, పొదలకూరు పట్టణంలో అద్భుతం జరిగింది. పట్టణంలోని నీటి కాలువలో శివుడి ప్రత్యక్షం కావడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. దీంతో స్థానికులు పెద్ద ఎత్తున విగ్రహానికి చూడడానికి ఆసక్తి చూపించారు. శ్రావణ మాసం ప్రారంభమైన వేళ, అందులోనూ శివుడికి ఎంతో ప్రీతిప్రాతమైన సోమవారం రోజున శివుడి విగ్రహం ఇలా కనిపించడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇది కచ్చితంగా ఆ దేవదేవుడి మహిమే అంటూ పూజలు చేయడం ప్రారంభించారు.ఇదిలా ఉంటే ఈ నీటి కాలువలో దేవతా మూర్తుల విగ్రహం బయటపడడం ఇదే తొలిసారి కాదు. 21 రోజుల క్రితం ఇదే నీటి కాలువలో గంగమ్మ విగ్రహం కూడా బయటపడింది. ఇలా తక్కువ వ్యవధిలో గంగ-శివుడి విగ్రహాలు ప్రత్యక్షం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నీటి ప్రవాహంలో నాలుగు అడుగుల విగ్రహం అందరినీ ఆకట్టుకుంటోంది. నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నప్పటికీ విగ్రహం కదళపోవడం విశేషం. ఈ విగ్రహాలు చూస్తుంటే పురాతన కాలానికి చెందినవిగా కనిపిస్తున్నాయి. దీంతో ఆ ప్రాంతంపై అందరి దృష్టి పడింది. ఈ విగ్రహాలు కాలువలోకి ఎక్కడి నుంచి వచ్చాయన్న విషయం తెలియాల్సి ఉంది. ఈ ప్రాంతంలో తవ్వకాలు చేస్తే చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లు ఏమైనా బయటపడొచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. గంగమ్మ ఒడిలో శివుడు సేదతీరుతున్నట్లు భక్తులు ఆనందపడిపోతున్నారు.

# ఆలయ చోరీని దాచి వుంచిన అధికారులు

కాకినాడ ఆగస్టు 9, (న్యూస్ పల్స్)తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలులో శ్రీ గోలింగేశ్వరస్వామి ఆలయంలో నంది విగ్రహం అపహరణ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. -నిందితులను కఠినంగా శిక్షించాలి,భక్తుల మనోభావాలను కాపాడాలని మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేసారు. బిక్కవోలులో శ్రీ గోలింగేశ్వరస్వామి ఆలయంలో నంది విగ్రహం చోరీపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. శుక్రవారం రాత్రి చోరీ గురైతే ఇవాళ్టి వరకు అది బహిర్గతం కాకుండా దేవాదాయ శాఖ అధికారులు కానీ , పోలీసు అధికారులు కానీ ఎందుకు జాగ్రత పడ్డారు. దేవాదాయ శాఖ అధికారులు మేము కంప్లైంట్ ఇచ్చాము పోలీసులు కంప్లైంట్ రిజిస్టర్ చేయలేదని చెబుతున్నారు, కొంతమంది పోలీసు అధికారులు అడిగితే అదేమి బంగారం, వెండి కాదు కదా అది రాతి విగ్రహమే కదా అని చులకనగా మాట్లాడటం జరుగుతుంది.ఇక్కడ రాతి విగ్రహమా, బంగారమా,వెండి అనేది కాదు ఇది భక్తుల మనోభావాలతో కూడుకున్న అంశం. ఈవేళ పోలీసు అధికారులను కానీ, దేవాదాయ శాఖ అధికారులను ప్రశ్నించేది ఒకటే మీకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి, వైస్సార్ అధిష్టానం నుంచి ఏవైనా ప్రత్యేకమైన ఇన్స్ట్రక్షన్ ఏమైనా ఉన్నాయా? దేవాలయాలలో చోరీ జరిగితే వాటిపై చర్యలు తీసుకోవొద్దు,ఆ విషయాలను పట్టించుకోవొద్దు అని ఏవైనా ప్రత్యేకమైన ఇన్స్ట్రక్షన్ మేరకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారా.. ఒక ప్రాచీనమైన గుడిలో చాళుక్యుల కాలంలో నిర్మాణమైన గుడి,భక్తుల మనోభావాలతో ముడిపడిన ఒక ధార్మిక సంస్థ అందులో ఒక విగ్రహం చోరీ అయితే ఇంత చులకనగా మాట్లాడే అధికారం మీకు ఎవరు ఇచ్చారని అన్నారు.దీనిపైన ఎందుకు మూడు రోజులుగా గోప్యనీగా ఉంచారు.దీని వెనుక ఆంతర్యం ఏమిటి? దీనిని బయట పెట్టాల్సిన అవసరం ఉంది. దీనిని తక్షణమే బయట పెట్టాలి.నింధితులను సత్వరమే పట్టుకుని వారిని కఠినంగా శిక్షించాలి,హిందువుల మనోభావాలను పరిరక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని డిమాండ్ చేసారు.

# శ్రావణం నుంచి దసరాకు సీన్

హైదరాబాద్, ఆగస్టు 9, (న్యూస్ పల్స్) తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ ఇప్పట్లో జరిగేలా కన్పించడం లేదు. తొలుత శ్రావణ మాసంలో కేసీఆర్ తన మంత్రివర్గాన్ని విస్తరించాలని భావించారు. అన్నీ ఎన్నికలు అయిపోవడంతో మంత్రివర్గాన్ని విస్తరించి వచ్చే ఎన్నికలకు సమాయత్తం చేయాలనుకున్నారు. ఎన్నికల కేబినెట్ ను ఈ శ్రావణమాసంలో ఏర్పాటు చేయాలని కేసీఆర్ భావించారు. అయితే ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణకు అవకాశాలు లేవు.ఈటల రాజేందర్ ఎపిసోడ్ లో మంత్రి వర్గ విస్తరణ మరింత వాయిదా పడే అవకాశముంది. హుజూరాబాద్ ఉప ఎన్నిక పూర్తయ్యేంత వరకూ మంత్రి వర్గ విస్తరణ ఉండదని కేసీఆర్ సంకేతాలు ఇచ్చినట్లు తెలిసింది. మంత్రి వర్గ విస్తరణపై అనేకమంది ఆశలు పెట్టుకున్నారు. ఎమ్మెల్సీలతో పాటు, పలువురు సీనియర్ నేతలు కూడా ఈసారి విస్తరణలో తమకు అవకాశం దక్కుతుందని ఆశించారు.కానీ ఎప్పటికప్పుడు ఏదో ఒక ఎన్నిక రావడం వాయిదా పడుతుండటం సాధారణమయింది. గతంలో నాగార్జున సాగర్ ఉప ఎన్నిక తర్వాత కేసీఆర్ మంత్రివర్గాన్ని విస్తరించాలనుకున్నారు. కానీ ఆ తర్వాత ఈటల రాజేందర్ వ్యవహారంతో మరోసారి వాయిదా వేయాల్సి వచ్చింది. ఇప్పుడు మంత్రి వర్గ విస్తరణ కన్నా హుజూరాబాద్ లో గెలుపు కేసీఆర్ కు అత్యంత ప్రాధాన్యం. అందుకే ఉప ఎన్నికపైనే కేసీఆర్ ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారు. అయితే మంత్రి వర్గ విస్తరణ వాయిదా పడుతుండటంతో కొందరు మంత్రులు ఊపిరి పీల్చుకుంటున్నారు. తమ పదవి మరికొద్దినెలలు పదిలం అని భావిస్తున్నారు. మంత్రివర్గ విస్తరణ జరిగితే నలుగైదుగురిని కేసీఆర్ తప్పించే అవకాశముంది. అనేక ఆరోపణలు వచ్చిన మల్లారెడ్డి వంటి వారిని ఇంకా మంత్రివర్గంలో కొనసాగిస్తుండటంపై విమర్శలు విన్పిస్తున్నాయి. ఇలాంటి వారు మాత్రం మంత్రి వర్గ విస్తరణ వాయిదాతో సంబర పడుతున్నారు. మొత్తం మీద హుజూరాబాద్ ఉప ఎన్నిక తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్నది లేటెస్ట్ అప్ డేట్.మరో వైపు నేతలు మాత్రంహుజూరాబాద్ నియోజకవర్గంలో ప్రత్యర్థిగా ఉన్న ఆ నాయకుడిని ఉమ్మడి జిల్లా టీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్చిపోలేకపోతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్.. ఈటల రాజేందర్ ను ఓడించేందుకు ఎత్తులకు పై ఎత్తులు వేస్తుంటే ఈ నాయకులు మాత్రం

ఇంకా తమ ముఖ్య నాయకుల్లో ఒకరని చెప్పుకుంటున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ ఫోటో జగిత్యాల, కరీంనగర్ జిల్లాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల అధ్యక్షురాలు ఎం. స్వర్ణలత, ఆమె భర్త రాజనర్సింగరావు శనివారం సోషల్ మీడియాలో ఓ పోస్టు చేశారు. జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీ తయారు చేయించి సోషల్ మీడియాలో పోస్ట్ వేశారు. ఇందులో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్.. మాజీ మంత్రి ఈటల రాజేందర్, మరో మంత్రి కొప్పుల ఈశ్వర్, స్టేట్ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డిలో ఫోటోలు ముద్రించారు. ఇది వైరల్ గా మారింది.

# శ్రీశైలంలో శ్రావణమాసం ప్రత్యేక పూజలు ప్రారంభం

## ఆలయానికి మొదటిరోజు పోటెత్తిన భక్తులు

శ్రీశైలంఆగస్టు 9, (న్యూస్ పల్స్) శ్రీశైలం ఆలయంలో శ్రావణమాసోత్సవాలు ప్రారంభమ య్యాయి. భక్తులు అధికసంఖ్యలో శ్రీశైలం చేరుకున్నారు. వేకువ జామున నుంచే భక్తులు ఆలయ క్యూలైన్లలో భారులు తీరారు. శ్రావణమాసం మొదటిరోజు అందులోను మల్లికార్జున స్వామి వారికి ప్రీతికరమైన రోజు సోమవారం కాడంతో శ్రీశైలం ఆలయా నికి భక్తులు పోటెత్తారు. భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో ఉద యం నుంచి భక్తులు శ్రావణమాసోత్సవ ప్రత్యేక పూజలు నిర్వహిం చుకుంటున్నారు. కరొనా నిబంధనలు పాటిస్తూ మాస్కులు దరించి సామాజిక దూరంలో క్యూలైన్ల నుంచి స్వామిఅమ్మవార్లను దర్శించు కుంటున్నారు. స్వామివారికి అభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చ న పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకుంటున్నారు. శ్రావణమా సం మొదటి రోజు కావడంతో ఆలయ దర్శనానికి భక్తులు పోటెత్తారు. క్యూలైన్లు భక్తులతో కిక్కిరిశాయి స్వామివారి దర్శనానికి 6 గంటలు సమయం పడుతుంది. సీఘ్ర దర్శనానికి రెండు గంటలు పడుతుంది. వేకువజామున నుంచి క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బిస్కట్ పాకెట్లు, పాలు, పులిహోర, మజ్జిగ, మంచినీళ్లు అందిస్తూ భక్తుల సేవలో అధికారులు నిమగ్నమయ్యారు. శ్రావణమాసం ప్రారంభం కావడంతో భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు రద్దీకి అనుగుణంగా క్యూలైన్లను అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాఖ ఆగస్టు 9, (న్యూస్ పల్స్) పెందుర్తి నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజు శంకుస్థాపనలు చేసారు. నాబార్డ్ నిధుల ద్వారా సుమారు 8 కోట్ల రూపాయలతో పాలిటెక్నిక్ అదనపు భవనానికి శంకుస్థాపన చేసారు. విద్యా వైద్య రంగాల అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజు అన్నారు. ఐదు కోట్ల రూపాయలు భవన నిర్మాణం కొరకు, మిగిలిన మూడు కోట్ల రూపాయలను మౌలిక వసతులకు కేటాయించడం జరిగిందన్నారు కార్యక్రమంలో ఆయనతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు

# పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణానికి శ్రీకారం

పోలవరం ఆగస్టు 9, (న్యూస్ పల్స్) పశ్చిమ గోదావరి జిల్లాలోని పోలవరం ప్రాజెక్టు దిగువ కాపర్ ధ్యాం ధయా ఫ్రం వాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 96 మీటర్ల పొడవు,10మీటర్ల లోతు,1.2మీటర్ల వెడల్పుతో ధయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు మేఘా ఇంజనీరింగ్ సంస్థ ప్రారంభించింది. మేఘా ఇంజనీరింగ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రంగరాజన్ , జలవనరుల శాఖ డిఈఈ ఎం కె డి వి ప్రసాద్ తదితరులు సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు.

# ఖరీఫ్ సాగుకు నీరివ్వాలి

ఏలూరు ఆగస్టు 9, (న్యూస్ పల్స్)పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో ఖరీఫ్ సాగుకు నీరు లేక బీడువారిన పొలాలను చూసి రైతులను పరామర్శించేందుకు వెళుతున్న దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో అయన పొలాల్లో నిరసన తెలియచేసారు. దెందులూరు మండలంలోని 19వేల ఎకరాల్లో వరి సాగు ఉండగా ఈ పాటికి 13వేల ఎకరాల్లో ఖరీఫ్ పంటకు వరి నారుమళ్లు వేయగా వాటిలో 5 వేల ఎకరాలకు నీటి ఎద్దడి బాగా ఉంది. రైతులు, కౌలు రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా చింతమనేని మీడియాతో మాట్లాడుతూ గోదావరి లో పుష్కలంగా నీరు ఉండి కూడా రైతులకు నీరు అందించలేని అసమర్థత ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. ఎకరానికి రైతు 25 నుండి 30 వేల రూపాయలు వరకు ఖర్చు అవుతుందని సరైన సమయంలో నీరు అందక రైతులు అప్పుల పాలు అవుతునారన్నారు. గతంలో నేను 10 సం.లు ఎమ్మెల్యే గా చేసినప్పుడు ఎప్పుడూ కూడా ఇలాంటి పరిస్థితి లేదని ఇప్పటికైనా వ్యవసాయ శాఖ మంత్రి, ఇరిగేషన్ మంత్రులు స్పదించి ఖరీఫ్ సాగు కు నీరు అందించాలని ఆయన కోరారు.

# కాణిపాకంలో స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

కాణిపాకం ఆగస్టు 9, (న్యూస్ పల్స్)కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో భక్తుల రద్దీ భారీగా వుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శన భాగ్యం కల్పిస్తున్నామని దేవస్థాన కార్యనిర్వహణాధికారి వెంకటేశు ఒక ప్రకటనలో తెలిపారు . ఈ రోజు కాణిపాకం దేవస్థానం నందు ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, కేరళ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో కాణిపాకానికి చేరుకొని కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. భక్తులకు క్యూలైన్లో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం కరోనా కర్ఫ్యూ ను మార్పులు చేయడంతో అధిక సంఖ్యలో భక్తులు కాణిపాకానికి రావడం జరుగుతుందని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని కాణిపాకం దేవస్థాన కార్యనిర్వహణాధికారి వెంకటేశు తెలియజేశారు. శ్రీ స్వామివారి దర్శన వేళలు పెంచుతూ ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు స్వల్ప మార్పు చేయడం జరిగింది. కరోనా తగ్గుముఖం పట్టడంతో ఆలయ దర్శన ఈ వేళలో మార్పు చేసినట్లు భక్తులు గమనించాలని ఆయన తెలిపారు.

# బాలారిష్టాలు దాటని కర్నూలూ వర్శిటీ

కర్నూలు, ఆగస్టు 9, (( విభారె) పాలకుల నిర్లక్ష్యానికి ఉర్దూ యూనివర్సిటీ సాక్షంగా నిలుస్తోంది. ప్యాకల్టీ కొరత, నిధుల లేమితో కొట్టుమిట్టాడు తోంది. నూతన భవన నిర్మాణాలకు బిల్లులు చెల్లించకపోవ దంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఎనిమిది నెలలుగా అద్దె భవనాలకు కూడా చెల్లింపు చేయలేని దుస్థితి నెలకొంది. నేటికీ యూనివర్సిటీకి రెగ్యులర్ విసిని నియమించలేదు. ఉర్దూ సంస్కృతిని, భాషను కాపాడేందుకు మైనార్టీ ప్రజల జీవన సంస్కృతిని ప్రతిబింబించేందుకు డాక్టర్ అబ్దుల్‌హక్ ఉర్దూ యూనివర్సిటీని 2016 నవంబర్ లో కర్నూలులో ఉస్మానియా కాలేజ్ కేంద్రంగా ప్రారంభించా రు. ఆరు రకాల డిగ్రీ కోర్సులు, ఏడు పిజి కోర్సులను అందిస్తోంది. అయితే ఆది నుంచి కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. 144 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టనున్న నూతన భవన నిర్మాణానికి బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. అకాడమి బిల్డింగ్, బార్సు, గర్ల్స్ హాస్టళ్లు, అంతర్గత రోడ్ల పనులకు రూ.20 కోట్లు అవసరముందని ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నిధులను విడుదల చేయలేదు. 2018లో కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని అద్దె భవనాలకు తరగతులను మార్చారు. యూనివర్సిటీ పరిపాలన విభాగానికి సంవత్సరానికి దాదాపు రూ.67.20 లక్షలు అవసరం ఉండగా ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఎనిమిది నెలలుగా అద్దె భవనాలకు చెల్లింపులే చేయలేదు. ప్రస్తుతం యూనివర్సిటీలో టీచింగ్, నాన్–టీచింగ్ ఫ్యాకల్టీ కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగుతున్నారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా రెగ్యులర్ ప్రొఫెసర్ల నియామకం చేపట్టడం లేదు. ఎంబిఎ, ఎంఎస్‌సి వంటి ఉన్నతమైన కోర్సుల ఫ్యాకల్టీ జీతభత్యాలకు సంవత్సరానికి రూ.1.74కోట్లు అవసరం ఉండగా ప్రభుత్వం రూ.92.50లక్షలను మాత్రమే విడుదల చేస్తోంది. దీంతో సిబ్బందికి వేతనాలు చెల్లించడం కూడా భారంగా మారింది. రెగ్యులర్ పోస్టుల నియామకం కోసం గతంలో 35 పోస్టులకు ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రభుత్వం 21 పోస్టులను మాత్రమే అనుమతిస్తూ వాటిని కూడా జాబ్ క్యాలెండర్ ద్వారా నియమించేందుకు సన్నాహాలు చేపట్టింది. సైన్స్ విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యం లేక ఇతర కళాశాలల్లో ప్రాక్టికల్స్ చేయాల్సి వస్తోంది. యూనివర్సిటీలో నూతన కోర్సులకు కూడా అడుగులు పడటం లేదు. ఇంటిగ్రేటెడ్ లా కోర్సు, ఎంఎస్‌సి కెమిస్ట్రీ వంటి నూతన కోర్సులకు ప్రతిపాదనలు పంపి సంవత్సరాలు గడుస్తున్నా ఉన్నత విద్యా మండలి నేటికీ ఆమోదం తెలపలేదు. ఉర్దూ యూనివర్సిటీకి ఇప్పటి వరకూ రెగ్యులర్ విసిని నియమించలేదు. ప్రస్తుతం ఉన్నత విద్యా శాఖ కమిషనర్ సతీష్ చంద్ర విసిగా వ్యవహరిస్తున్నారు. ఉర్దూ విద్యకు ప్రాథమిక స్థాయి నుంచి సరైన సౌకర్యాలు అందడం లేదు. పేరుకు మండలానికి ఒక ఉర్దూ ప్రాథమిక పాఠశాలలు ఉన్నా సరైన భవనాలు, సిబ్బంది లేరు. ఉన్నత పాఠశాలలు డివిజన్ కేంద్రాలకే పరిమితం కావడంతో 60 శాతానికిపైగా ఉర్దూ విద్యార్థులు ప్రాథమిక విద్యతోనే చదువు మానేస్తున్నారు. కర్నూలు జిల్లాలోనే దాదా పు 200 మంది మాత్రమే ఉర్దూ మీడియంలో ఇంటర్మీడియ ట్ విద్యను అభ్యసిస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు

# అమరావతి లో మహిళలపై దాడులను ఖండిస్తూ టీడీపీ నిరసన

కర్నూలు ఆగస్టు 9, (( విభారె)రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్రెడ్డికి మహిళల పట్ల ఏమాత్రం గౌరవం లేదని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. నిన్న రాజధాని అమరావతిలో మహిళల పట్ల ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని నిరసిస్తూ, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిశెట్టి మాట్లాడుతూ 2014లో రాష్ట్రం విడిపోయి ఆంధ్రప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న సమయంలో అప్పుడు అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నూతన రాజధాని నిర్మాణం కోసం పలు ప్రదేశాలను సూచిస్తూ ప్రజల–మేదావులు, ప్రతిపక్ష పార్టీల వారి యొక్క అభిప్రాయాలను, సూచనలను తీసుకోవడం జరిగినది. అప్పట్లో మెజార్టీ సభ్యులు 13 జిల్లాలకు మధ్యలో ఉంటుంది. అమరావతి రాజధానికి సరియైన ప్రాంతమని సూచించారు. అప్పట్లో రాష్ట్ర ప్రతిపక్ష నాయకుని

**జగన్ ప్రభుత్వానికి మహిళల పట్ల గౌరవం లేదంటూ ఆగ్రహం**

**టీడీపీ ఆఫీస్ దగ్గర ఆందోళన కార్యక్రమం**

హె?దాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి కూడా సాక్ష్యాత్తు రాష్ట్ర శాసనసభలోనే అమరావతిని రాజధానికి బలపరుస్తూ, ఇందుకోసం ఎక్కువ భూమిని సేకరించవలసినదిగా తన అభిప్రాయంలో తెలిపారు. అందరి సూచనతో భూసేకరణకు పూనుకోగా చంద్రబాబునాయుడు పై నమ్మకంతో ఎంతో మంది రైతులు స్వచ్ఛందంగా రాజధాని నిర్మాణం కోసం భూములను ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని, సుమారు –33 వేల ఎకరాల భూసేకరణ చేసి నిర్మాణాలు చేపట్టడం జరిగింది. అయితే 2019లో రాష్ట్రంలో వై.సి.పి.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగన్మోహన్ రెడ్డి అమరావతి రాజధాని భూములలో అక్రమాలు చోటుచేసుకున్నాయనీ ఆరోపించారు.

# సేవ్ ఇండియా అనే నినాదంతో రాస్తారోకో

కౌతాళం ఆగస్టు 9, (( విభారె) కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 3 వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, విద్యుత్ సంస్కరణలు బిల్లు వెనక్కి తీసుకోవాలని, రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని, రైతులందరికీ సాగునీరు అందించాలని గత ఎనిమిది నెలలుగా ఢిల్లీలో రైతుల పోరాటం చేస్తున్న మోడీ, అమిత్ షా పట్టించుకోవడంలేదని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య దుమ్మెత్తి పోషారు. కార్మికులకు లేబర్ కోడ్ రద్దు చేయాలని ప్రైవేటీకరణ విరమించుకోవాలని కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ లకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా విధానాలు అవలంభిస్తున్నారు. కరోనా పేరుతో దేశాన్ని దివాలా తీయడానికి బిజెపి ప్రభుత్వం పూనుకున్నది. దేశంలో ప్రభుత్వం అనే పదం లేకుండా మొత్తం ప్రభుత్వరంగ లన్నిటిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో అప్పజెప్పడానికి బిజెపి పూనుకున్నది. మూడు వ్యవసాయ చట్టాలు అమలు చేస్తే రైతులకు మద్దతు ధర పంటల కొనుగోలు చేసే మార్కెటింగ్ కమిటీలు బలహీనపడి ప్రైవేటు వ్యక్తులు వ్యాపారం చేసుకోవడానికి పరోక్షంగా బిజెపి ప్రభుత్వము పూనుకున్నది. ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విధానాలకు బిజెపి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నిధులలో కోత పెడుతూ, పని దినాలు 200 రోజులకు పెంచాలని ,కనీస వేతనం రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని, వేతనాలు చెల్లింపుల్లో కులాల సమస్యలు ముందుకు తెచ్చి ఎస్సీ ,ఎస్టీల ను వేరుగా చెల్లింపులు చేసి కష్ట జీవుల మధ్య చిచ్చు పెట్టడానికి బిజెపి ప్రభుత్వం పూనుకున్నది. కరోనా సమయంలో బిజెపి ప్రభుత్వము ప్రజలను ఆదుకోలేదు, కరోనాను నియంత్రించడంలో గోరంగా విఫలమైనది. వ్యాక్సినేషన్ ఆలస్యం కావడం, ఆక్సిజన్ అందకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో పేద ప్రజలు చనిపోయినారు

**అంబేద్కర్ సర్కిల్ భారీగా నిరసనలు, రాస్తారోకోలు**

. లక్షలాదిమంది అనారోగ్యంతో అప్పులపాలై నిరాశ్రయులయ్యారు. కీలక సమయంలో బిజెపి ప్రభుత్వము ప్రజలను ఆదుకోవడంలో విఫలమైనది అందుకు వామపక్ష ప్రజా సంఘాలు అన్ని ముందుకు వచ్చి సేవ్ ఇండియా అనే నినాదంతో ఈ దేశంలో ఉండే ప్రజలను మేమే రక్షించుకుంటాం అని నినాదాలు చేస్తూ అంబేద్కర్ సర్కిల్ దగ్గర గంటసేపు రాస్తారోకో చేయడమైనది. ఈ రాస్తారోకోలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య, రైతు సంఘం నాయకులు ఉలిగయ్య మారెప్ప, రామాంజనేయులు, రైతు కూలీ సంఘం నాయకులు జగదీష్, నాగేంద్ర,ఉలిగయ్య, భాష, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వీరేష్, వెంకన్న, గ్రామ సంఘ నాయకులు నాగరాజు, మారెప్ప, ఈరన్న, దప్పు న సంఘం నాయకులు మారెప్ప, మూ కప్ప, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వీరేష్, ఈరన్న, ఆటో యూనియన్ నాయకులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కాలువ సెంటర్ లో కరోనా వైరస్ నియంత్రణ చర్యలు

నెల్లూరు ఆగస్టు 9, (( విభారె)విశ్వంభర చారిటబుల్ ట్రస్ట్ మరియు నిత్య వాణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరోనా వైరస్ నియంత్రణ చర్యలు చేపట్టారు. నెల్లూరు గ్రామీణ నియోజవర్గ పరిధిలోని కొత్త కాలువ సెంటర్ ప్రాంతంలో ఉన్న ఎన్జీవో రమేష్ సహకారంతో మానవ సేవే మాధవ సేవగా తమ వంతు సేవలందించారు. ఇందులో భాగంగానే మాస్కులు, శానిటైజర్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్జీవో రమేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2020 మార్చి నుండి ప్రారంభమైన కరోనా వైరస్ ప్రపంచ దేశాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా, అనేక మంది ప్రాణాలను బలిగొందన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ దాష్టికం

**నంద్యాలలో యూట్యూబ్ విలేఖరి దారుణ హత్య**

**కానిస్టేబుల్ పై గుట్కా మాఫియా ఆరోపణలు**

**హత్య కేసు నమోదు.. జిల్లా ఎస్పీ**






కర్నూలుఆగస్టు 9, (( విభారె) నంద్యాలలో యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ కేశవ్ (33) దారుణ హత్యకు గురయ్యారు. నంద్యాల టూ టౌన్ కానిస్టేబుల్ వెంకటసుబ్బయ్య తన తమ్ముడితో కలిసి ఈ దారుణానికి ఒడి కట్టాడు. స్థానిక టూ టౌన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న వెంకటసు బ్బయ్య కు గుట్కా మాఫియాతో సంబంధాలు ఉన్నాయంటూ యూట్యూబ్ విలేఖరి కేశవ్ ఆరోపణలు చేస్తూ వీడియోలు పెట్టాడు. దీంతో ఈ విషయంలో విచారణ నిర్వహించిన పోలీస్ అధికారులు వాస్తవం అని తేలడంతో కానిస్టేబుల్ వెంకట సుబ్బయ్య ని సస్పెండ్ చేశారు. వీటిని మనసులో పెట్టుకున్న కానిస్టేబుల్ వెంకటసుబ్బయ్య తన తమ్ముడు నానితో కలిసి మాట్లాడుకుందామని కేశవుని ఆది వారం రాత్రి పిలిపించారు. అతను అక్కడికి చేరుకోగానే ముందు గా వేసుకున్న పథకం ప్రకారం స్క్రూ డ్రైవర్ తో కేశవ్ పై దాడికి దిగారు. వీపు వెనక పొడిచారు. దీంతో తీవ్ర గాయమైన కేశవ్ సంఘటన స్థలంలోనే మరణించాడు. ఆ తర్వాత నిందితులిద్దరూ అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలియగానే నంద్యాల టూ టౌన్ సిఐ ఘటనా స్థలికి చేరుకొని వివరాలను సేకరించారు. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన బాధితులు వెల్లడించిన మేరకు కానిస్టేబుల్ వెంకట సుబ్బయ్య, అతని సోదరుడు నాని పై హత్య కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఆయన సంఘటన స్థలానికి చేరుకొని స్వయంగా వివరాలు తెలుసుకున్నారు. విషయం తెలియగానే హత్యకు గురైన కేశవ్ కుటుంబ సభ్యులు అందాల ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకున్నారు. కుటుంబ సభ్యుల రోదనలు ఆస్పత్రుల్లో మిన్నంటాయి.

# ఒకే సారి మెగా.. నందమూరి సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది



మలయాళి క్యూట్ హాట్ బ్యూటీ సంయుక్త మీనన్ హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ఇప్పటికే పలు భాషల్లో సినిమాలు చేసిన ఈ అమ్మడు ఇప్పుడు తెలుగు లో అవకాశం దక్కించుకుంది. తెలుగు లో ఈమె ఇప్పటికే కళ్యాణ్ రామ్ కు జోడీగా ఒక సినిమాలో నటిస్తూ ఉంది. ఆ సినిమా షూటింగ్ దశలో ఉంది. త్వరలో విడుదల అవ్వాల్సి ఉంది. సంయుక్త మీనన్ తెలుగు లో మొదటి సినిమా రాకుండానే అప్పుడే తెలుగు లో రెండవ ఆఫర్ ను దక్కించుకుంది. సాదారణంగా ఇలా చాలా తక్కువ మంది హీరోయిన్స్ కు జరుగుతుంది. మొదటి సినిమా విడుదల కాకుండానే రెండవ ఛాన్స్ వచ్చిందంటే ఖచ్చితంగా ఈ అమ్మడు భవిష్యత్తులో టాలీవుడ్ లో టాప్ స్టార్ హీరోయిన్ గా పేరు దక్కించుకుంటుందనే కామెంట్స్ వస్తున్నాయి. కళ్యాణ్ రామ్ తో సినిమా అతి త్వరలో పూర్తి అవ్వబోతుందట. విడుదల విషయమై కాస్త సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ సినిమాతో పాటు మెగా హీరో సాయి ధరమ్ తేజ్ ప్రస్తుతం నటిస్తున్న సినిమాలో కూడా ఈమె ఎంపిక అయ్యింది. సుకుమార్ తో కలిసి బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ లో వస్తున్న ప్రతి సినిమా కూడా ఈమద్య కాలంలో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఉప్పెన సినిమా తో సుకుమార్ బ్రాండ్ వ్యాల్యూ పెరిగింది. కనుక ఈ సినిమా తప్పకుండా సక్సెస్ అవుతుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. ఈ సినిమాకు సుకుమార్ శిష్యుడు అయిన కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే రిపబ్లిక్ సినిమా షూటింగ్ ను ముగించిన సాయి ధరమ్ తేజ్ తాజాగా ఈ సినిమా షూటింగ్ లో పాల్గొంటున్నాడు. ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ తో షూటింగ్ కు సంయుక్త మీనన్ సిద్దం అవుతున్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ సినిమాను వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. కథ మరియు స్క్రీన్ ప్లే విషయంలో సుకుమార్ సలహాలు సూచనలు ఉంటాయి కనుక తప్పకుండా ఈసినిమా విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంటున్నారు. ఈ సినిమా సాయి ధరమ్ తేజ్ కెరీర్ లో 15వ సినిమాగా రూపొందుతుంది.

# టైటిల్ లేకుండానే అన్ని పనులు కానిచ్చేస్తున్నారుగా..!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ – రానా దగ్గుబాటి హీరోలుగా 'అయ్యప్పనుమ్ కోషియమ్' అనే మలయాళ చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. 'ఛఖూఖఐఖీజీనిజీ' అనే వర్కిగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాకి టైటిల్ ఖరారు చేయకుండానే 2022 సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. భీమ్లా నాయక్ అనే పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా పవన్ ఫస్ట్ లుక్ ని కూడా వదిలారు. ఇదే క్రమంలో అతి పెద్ద ఆత్మగౌరవ యుద్ధానికి సన్నద్ధం అవ్వండి అంటూ ఈ చిత్రాన్ని జనవరి 12న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు రిలీజ్ డేట్ కూడా ఇచ్చేశారు. త్వరలో ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ ని కూడా వదలబోతున్నట్లు ఇటీవల ప్రకటించారు. పవన్ కళ్యాణ్ సినిమాకి టైటిల్ అనౌన్స్ చేయకుండా.. షూటింగ్ మొత్తం పూర్తి చేయడమే కాకుండా.. సాంగ్ రిలీజ్ చేస్తుండటం ఇదే మొదటిసారి అని చెప్పొచ్చు. అయితే ఫస్ట్ పాట లిరికల్ వీడియోతో పాటుగా టైటిల్ అనౌన్సమెంట్ కూడా ఉండే అవకాశాలు ఉన్నాయని టాక్ నడుస్తోంది. పవన్ బర్త్ డే కూడా దగ్గర్లో ఉండటంతో ముందుగా టైటిల్ అండ్ సాంగ్ ని వదిలి.. సెప్టెంబర్ 2న టీజర్ రిలీజ్ చేస్తారని అంటున్నారు. దీనిపై రాబోయే రోజుల్లో క్లారిటీ వస్తుందేమో చూడాలి.'ఖూఖఐఖీజీనిజీ' చిత్రానికి సాగర్ కె చంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్ ప్లే – మాటలు అందిస్తున్నారు. ఇటీవల బయటకు వస్తునన్న స్టిల్స్ – వీడియోలు చూస్తుంటే త్రివిక్రమ్ దర్శకత్వ పర్యవేక్షణ కూడా చేస్తున్నారని ప్రచారం మొదలైంది. పోలీస్ ఆఫీసర్ – రిటైర్డ్ హావల్దార్ జీవితాల్లో అహం ఆత్మాభిమానం వల్ల ఎలాంటి పరిణామాలు చోటుచేసున్నాయనే కథాంశంతో ఈ చిత్రం రూపొందుతోంది. ఇందులో పవన్ కళ్యాణ్ కు జోడీగా నిత్యామీనన్.. రానా సరసన ఐశ్వర్య రాజేష్ హీరోయిన్ గా నటిస్తున్నారు. థమన్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి రవి కె.చంద్రన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# పాప్ స్టార్ స్మిత బాటలో తీన్మార్ మంగ్లీ

పాప్ స్టార్ స్మిత 'హాయ్ రబ్బా హాయ్..' అంటూ సింగిల్ ఆల్బమ్ తో ఎంతటి మ్యాజిక్ చేసిందో తెలిసిందే. ఈ విజయవాడ అమ్మాయి గట్స్ కి తెలుగు యువలోకం ఫిదా అయ్యింది. స్మిత పాప్ గాయనిగా పలు ప్రయివేట్ ఆల్బమ్స్ తో అలరించారు. ఆ తర్వాత నెమ్మదిగా నటిగానూ తెరంగేట్రం చేసి పలు చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే. నాగార్జున కింగ్ చిత్రంలో స్మిత గెస్ట్ రోల్ ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ప్రస్తుతం గాయని మంగ్లి కూడా స్మిత బాటలోనే నటి అవుతుండడం సర్వత్రా ఆసక్తిని పెంచుతోంది. మంగ్లీ ఇప్పటికే కన్నడలో శివరాజ్ కుమార్ చిత్రంలో నటిస్తోందని కథనాలొచ్చాయి. తెలుగులోనూ పలువురు కీలక పాత్రల్లో నటించేందుకు ఆఫర్లు ఇచ్చారని తెలిసింది. తొలిగా నితిన్ హీరోగా నటిస్తున్న మాస్ట్రోలో కీలక పాత్రను పోషిస్తున్నారని కథనాలొస్తున్నాయి. ఇందులో హీరోని కిడ్నాప్ చేసే యువతిగా నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రలో మంగ్లీ మెరిపిస్తుందట. ఇక తీన్మార్ టీవీ కార్యక్రమంతో ఎంతో పాపులారిటీ తెచ్చుకున్న మంగ్లీ పలు టీవీ కార్యక్రమాలతో అలరించారు. నేపథ్య గాయనిగా మంగ్లీ దూసుకుపోతోంది. ఇప్పటికే అల వైకుంఠపురములో చార్ట్ బస్టర్ సాంగ్ రాములో రాముల కు గొప్ప ప్రశంసలు అందుకుంది. అలాగే శైలజ రెడ్డి అల్లుడు సినిమాలో టైటిల్ పాడాను పాడి మంచి క్రేజ్ ను సొంతం చేసుకుంది. ఇటీవల దాదాపు డజను సినిమాలకు పాడుతూ కెరీర్ పరంగా బిజీ బిజీగా ఉంది. ఇక అంధాధున్ రీమేక్ గా రూపొందుతున్న మాస్ట్రోలో నితిన్ అంధుడిగా నటిస్తుండగా తమన్నా విలన్ పాత్రలో కనిపించనుంది. నభా నటేష్ నితిన్ సరసన నాయికగా కనిపిస్తుంది. మంగ్లీ కూడా కథను మలుపు తిప్పే సన్నివేశాల్లో అలరించబోతున్నారు. మేర్ల పాక గాంధీ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు సాగుతున్నాయి. ఇక మాస్ట్రో థియేట్రికల్ రిలీజ్ కాకుండా ఓటీటీలో రిలీజవుతున్న సంగతి తెలిసిందే. అమెజాన్ ప్రైమ్ తో పోటీపడి ఈ మూవీని డిస్నీ ప్లస్ హాస్ట్ స్టార్ భారీ ఫ్యాన్సీ ధరకు దక్కించుకుందని తెలిసింది. ఇక ఈ మూవీని నిర్మించిన నితిన్ సొంత బ్యానర్ శ్రేష్ఠ్ మూవీస్ రిలీజ్ ముందే చక్కని లాభాలు అందుకుందని సమాచారం. భీష్మ తరవాత రంగ్ దే చిత్రంతో ఫ్లాప్ అందుకున్న నితిన్ ఈసారి మాస్ట్రో చిత్రంతో పెద్ద విజయం అందుకోవాలన్న కసితో ఉన్నారు. ఆశించిన ఆ ఒక్క హిట్టు తనకు దక్కుతుందా లేదా? అన్నది చూడాలి.



# తను ఒలింపియన్ అయితే కావొచ్చు.. కానీ




న్యూఢిల్లీ: విశ్వ క్రీడల్లో అథ్లెటిక్స్ విభాగంలో భారత్‌కు తొలి స్వర్ణం అందించి సరికొత్త చరిత్ర సృష్టించాడు నీరజ్ చోప్రా. అందని ద్రాక్షగా ఉన్న దశాబ్దాల కలను నెరవేర్చి భారతీయుల మనస్సులో చెరగని ముద్ర వేసుకున్నాడు. అయితే, తాను సాధించిన బంగారు పతకంలాగే నీరజ్ మనసు కూడా బంగారమేనట. స్నేహితుల కోసం ఏ త్యాగానికైనా సిద్ధపడేందుకు ఈ 23 ఏళ్ల ఆర్మీ సుబేదార్ వెనుకాడట. గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా ఫ్రెండ్, భారత అథ్లెట్ తేజస్విన్ శంకర్ ఈ మాట అంటున్నాడు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు రాసిన కాలమ్‌లో.. నీరజ్ అందరికంటే ఎంతో ప్రత్యేకమని, ఎవరి మనసునూ నొప్పించడని పేర్కొన్న తేజస్విన్.. అతడితో తనకున్న అనుబంధం గురించి పలు విషయాలు పంచుకున్నాడు. "మా అందరి కంటే తను ఎంతో విభిన్నం. ఇండియాకు తొలి స్వర్ణం సాధించి పెట్టిన అథ్లెట్ కదా తను. కానీ తనకు ఏమాత్రం గర్వం ఉందు. జోహన్నెస్ వెట్టర్(జర్మనీ జావెలిన్ త్రో ప్లేయర్– వరల్డ్ నంబర్ 1)కు పతకం చేజారడం తను విచారం వ్యక్తం చేశాడు. ఒక స్నేహితుడు ఏదైనా కోరితే.. నో చెప్పడం నీరజ్‌కు అస్సలు ఇష్టం ఉండదు. ఎంతో మంది స్నేహితులు తన నుంచి డబ్బు అప్పుగా తీసుకున్నారు. కానీ.. తను మాత్రం కనీసం వారి పేర్లు కూడా రాసుకోలేదు. ఈ విషయం నీరజ్ నాకు స్వయంగా చెప్పాడు. ఇతరులను ఇబ్బందిపెట్టడం తనకు ఏమాత్రం ఇష్టం ఉండదునీరజ్‌కు అత్యంత ఆప్తుడైన హైజంపర్ తేజస్విన్ 2018 కామన్‌వెల్త్ గేమ్స్ వంటి మేజర్ ఈవెంట్ల సమయంలో అతడితో కలిసి రూం కూడా షేర్ చేసుకున్నాడు. ఈ క్రమంలో.. బెంగళూరులో రెండు వారాల పాటు తనతో కలిసి ఉన్న విషయాన్ని గుర్తుచేసుకున్న తేజస్విన్.. "15 రోజుల పాటు నీరజ్‌తో ఒకే గదిలో ఉన్నాను. తను ఒలింపిక్ చాంపియన్ అయితే కావొచ్చు గానీ.. ఇప్పటికీ తనతో రూం షేర్ చేసుకోవాలంటే నాకు భయమే. ఎక్కడి వస్తువులు అక్కడ పెట్టుకోవడం తనకు చేతకాదు. ఒక్కసారి తన గదిలోకి వెళ్లి చూస్తే.. దుస్తులేమో బెడ్ మీద ఆరేసి ఉంటాయి.. సాక్సులు ఎక్కడో కింద పడేసి ఉంటాయి. అయినా నేనేమీ అనేవాడిని కాదు. ఎందుకంటే తనతో గదిని పంచుకోవడమే నాకు గొప్ప విషయం. రైస్ తినేవాళ్లం. రాత్రివేళ మట్కా కుల్ఫీ లాగించేసేవాళ్లం. వీడియో గేమ్స్ గురించి ఎక్కువగా మాట్లాడుకునేవాళ్లం. మినీ మిలిటియా అంటే తనకు క్రేజ్. ఇక టోక్యోలో నీరజ్ పసిడి గెలిచాడని తెలియగానే.. నేను ఆనందంతో ఉబ్బితబ్బియ్యాను. 20 పుషప్‌లు చేశాను. పారిస్‌కు ఎలా సన్నద్ధం కావాలన్న అంశం గురించి అప్పుడే ఆలోచనలు గిర్రున తిరిగాయివవ అని స్నేహితుడి అరుదైన ఘనత పట్ల తేజస్విన్ సంతోషం వ్యక్తం చేశాడు. "స్నేహితుల కోసమే ఇంత చేస్తాడు కదా.. ఈసారి నీరజ్‌ను కలిస్తే.. "నీకు గర్ల్‌ఫ్రెండ్ ఉందావవ అని అడుగుతానువవ అని సరదాగా వ్యాఖ్యానించాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**